నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 31.0°
కనిష్ఠం 16.1°

మహబూబ్‌నగర్

ఆదివారం 7, జనవరి 2018 | ntnews.com ntmbnr.com | పేజీలు : 20



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

నాటిన మొక్కకు జియో..

ట్యాగింగ్ చేయాలి

- ఎన్ని మొక్కలు బతికున్నాయో వివరాలు తెలియజేయండి
- ఆయా శాఖలకు ఇచ్చిన మొక్కల టార్గెట్‌ను పూర్తి చేయాలి
- కార్యాచరణ సిద్ధం చేయండి
- జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్

20

మెరుగైన విద్యాబోధనకు

కృషి చేద్దాం..

- నామమాత్రపు విద్యాబోధనతో ప్రయోజనం ఉండదు..
- డీఈవో సోమిరెడ్డి
- జిల్లాలో విద్యాబోధన మరింత మెరుగుపడాలి
- రాష్ట్ర పరిశీలకులు

18



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సోమిరెడ్డి, చిత్రంలో రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు

సౌలభ్యం కోసమే..

ఏసీ బస్సు సౌకర్యం

- ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మొదటి ఏసీ బస్సు
- వనపర్తి నుంచి వయా కొత్తకోట మీదుగా హైదరాబాద్‌కు..
- త్వరలో తీర్థయాత్రలకు మరో బస్సు
- 40 మంది కెపాసిటీతో బస్సు
- బస్సును ప్రారంభించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన సింగిరెడ్డి

10



సండే స్పెషల్
Sunday Special



ముడుమాల్ సమీపంలో ఉన్న నిలువురాళ్ల నిధి



- అపూర్వ కళా'ఖండం'
- 3 వేల ఏళ్ల నాటి విజ్ఞానం
- జిల్లాలో శిలాయుగం నాటి చారిత్రక సంపద
- ఖగోళ శాస్త్ర అబ్జర్వేటరీగా భావిస్తున్న నిపుణులు
- పురావస్తు శాఖ సర్వే మొదలు
- ఇప్పటికే 8 ఎకరాలను కొనుగోలు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- త్వరలో ముడుమాల్‌కు కొరియా బృందం
- ఇంగ్లాండ్ తరహాలో మార్చేందుకు ప్రతిపాదనలు
- వారసత్వంగా గుర్తించిన యునెస్కో

చరిత్రకు ఆనవాళ్లు..

నిలువురాళ్లు

జిల్లాలో కృష్ణా తీరం చరిత్ర పుటల్లో స్థానం సంపాదించనున్నది. నిలువు రాళ్ల ప్రాంతం తెలంగాణకు తలమానికంగా మారనున్నది. బృహత్ శిలాయుగం నాటి నిలువు రాళ్లు ఆసియా ఖండంలోనే ఎక్కడా లేవని తేలింది. ఇక్కడి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించేందుకు పురావస్తు శాఖ ప్రభుత్వానికి నివేదించింది. దీంతో అక్కడి భూమిని కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చి నిధులు కేటాయించారు. ఈ తరుణంలో విదేశాల నుంచి వచ్చే నిపుణుల బృందం మరింత లోతైన పరిశోధనలు చేసి వీటి గొప్పతనాన్ని వెలుగులోకి తీసుకురానున్నారు. ఇలాంటి నిర్మాణాలను యునెస్కో ప్రపంచ వారసత్వంగా ప్రకటించింది. మన దగ్గర కూడా పర్యాటక కేంద్రంగా మార్చితే.. తెలంగాణ గొప్పతనం ప్రపంచం నలుమూలలకు విస్తరించనున్నది.

- మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి

వివరాలు 11లో..

పోటీల్లో పాల్గొన్న కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు

20



విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- కేజీబీవీ అకాడమీ విద్యార్థులు చదువుల్లో.. గేమ్స్‌లో ముందుండాలి..
- దేశంలో ఎక్కడ పోటీలు జరిగినా అకాడమీ విద్యార్థులను పంపిస్తాం..
- శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో బాలికలకు కేజీబీవీ అకాడమీ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్
- అట్టహాసంగా ప్రారంభమైన కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ చాంపియన్‌షిప్ టోర్నీ

(Dwaraka) https://t.me/telugudailynews

మహబూబ్‌నగర్
ntnews.com ntmbnr.com

(Dwaraka) https://t.me/telugudailynews

స్వచ్ఛ సర్వేక్షన్‌లో..

అవార్డు వచ్చేనా?

- పాలమూరు పురపాలికకు గత సంవత్సరం 249వ ర్యాంక్
- ఈ ఏడాది మెరుగైన ర్యాంకు కోసం అధికారుల యత్నం
- 11న పురపాలికను సందర్శించనున్న పరిశీలన బృందం



పట్టణంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : దేశంలో స్వచ్ఛతవైపు అడుగులు వేస్తున్న మున్సిపాలిటీలు మరింత అభివృద్ధి పర్చేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ చేపట్టింది. ఇందులో భాగంగా ఆయా మున్సిపాలిటీల్లో చేపట్టే స్వచ్ఛ కార్యక్రమాలపై ర్యాంకులు ప్రకటించనున్నది. ఉత్తమ ర్యాంకులు పొందిన మున్సిపాలిటీలకు అవార్డులను ప్రకటించి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను మంజూరు చేయనున్నది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో పాలమూరు పురపాలికకు దేశవ్యాప్తంగా 249వ ర్యాంక్ వచ్చింది. అయితే, ఈ ఏడాది మెరుగైన ర్యాంక్‌ను సాధించేందుకు పురపాలిక అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పారిశుధ్యం పరిరక్షణపై పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించారు. మున్సిపల్ ఆదేశాలను బేఖాతర్ చేసే దుకాణాదారులకు జరిమానాలు విధించి విధిస్తున్నారు. పట్టణంలోని అన్ని వార్డులతోపాటు విలీన గ్రామాలలో తడి, పొడి చెత్త వేర్వేరుగా వేసేందుకు అధికారులు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. అన్ని వార్డులలో పారిశుధ్యంపై స్థానిక కౌన్సిలర్‌తోపాటు కాలనీవాసులతో కమిటీలను ఏర్పాటు చేశారు. పట్టణంలో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసి సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. 41 వార్డులకు పారిశుధ్య సిబ్బందితోపాటు ఒక్కో ప్రత్యేకాధికారిని నియమించారు. ఆ అధికారి ప్రతిరోజు ఉదయం తన వార్డులో పారిశుధ్య సిబ్బంది చేసిన పనులను ఫొటోలు తీసి వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. దీనివల్ల పట్టణంలో చేపట్టే రోజువారీ పారిశుధ్య పనులను పురపాలిక అధికారులతోపాటు జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు కూడా పర్యవేక్షణ చేస్తున్నారు. దీంతో సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ఎక్కడైన చెత్త ఉన్నట్లు సమాచారం అందితే వెంటనే అక్కడికి వెళ్లి చెత్తను తొలగించే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు.

వ్యర్థ పదార్థాల తొలగింపునకు చర్యలు

పట్టణంలోని వివిద ఫంక్షన్ హాల్స్, మాంసం విక్రయ కేంద్రాలు, హోటళ్ల వద్ద వ్యర్థ పదార్థాలను ఎక్కువగా బయట పడేస్తారు. దీంతో పందులు, కుక్కలు ఇతర జంతువులు వాటిని తినడానికి పెద్దమొత్తం లో ఆ పరిసర ప్రాంతాలలో సంచరించేవి. దీన్ని నివారించేందుకు వ్యర్థ పదార్థాలను నివాస ప్రాంతాల్లో పారవేసే వారికి మున్సిపల్ అధికారులు మొదటి విడతగా జరిమా నా విధిస్తున్నారు. రెండవ విడత జరిమానాతోపాటు వారు పడేసిన వ్యర్థాలను వారే దూర ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీ సుకున్నారు. మూడవ సారి దొరికితే వారి వ్యాపార సముదాయాలను సీజ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో సదరు దు కాణాదారులు వ్యర్థ పదార్థాలను నివాస ప్రాంతాల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందిస్తున్నారు.

కలెక్టర్ ప్రత్యేక చొరవ..

జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టరేట్‌లో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించడంతోపాటు డంపింగ్ యార్డుల పరిశీలనకు స్వయంగా వెళ్లి చూశారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పట్టణ అభివృద్ధి పనులతోపాటు పారిశుధ్య పరిరక్షణపై ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మెరుగైన ర్యాంక్ వస్తుంది



గతంలో కంటే మెరుగైన ర్యాంక్ వస్తుందని ఆశిస్తున్నాం. ఇందుకోసం పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాం. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గతేడాది దేశవ్యాప్తంగా 249వ ర్యాంక్ రాగా, ఈ ఏడాది రెండంకెల స్థానం లభిస్తుందని ఆశిస్తున్నాం.

– మొహినొద్దీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్ : ఉర్దూ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ కవి డాక్టర్ ఫరీదుద్దీన్ అన్నారు. శుక్రవారం రాత్రి న్యూటౌన్‌లోగల ఆ సంఘం కార్యాలయంలో ఉర్దూ భాషాభివృద్ధిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉర్దూ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్‌జిల్లా ఉర్ధూ కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉర్దూ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు తఖీహుస్సేన్ మాట్లాడుతూ ఉర్దూ బాషాభివృద్ధికి మేధావులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సాదిక్‌అలీ, చిచ్చ పాలమూరి, అజీజ్, ఇస్మాయిల్ నియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మోతీనగర్ స్కూల్ విద్యార్థి ఎంపిక



విద్యార్థి శ్రీధర్‌ను అభినందిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : హైదరాబాద్ గచ్చిబౌలీ స్టేడియంలో ఆదివారం నుంచి జరగనున్న రాష్ట్ర సబ్ జూనియర్ అథెటిక్స్ పోటీలకు పట్టణం లోని మోతీనగర్ హైస్కూల్ విద్యార్థి శ్రీధర్ ఎంపికయ్యాడు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభకనబర్చి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీ బాలరాజ్ పాల్గొన్నారు.

ఆశల సమ్మెను జయప్రదం చేయండి

మహబూబ్‌నగర్ రూరల్ : సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న ఆశ కార్యకర్తలు చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు నలవెల్లి కురుమూర్తి బీ.చంద్రకాంత్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ కార్యకర్తలు పేదలకు వైద్యం అందించడలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

కేంద్ర విధానాలతో సామాన్యులపై భారం



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

మహబూబ్‌నగర్ రూరల్ : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అవలంభిస్తున్న విధానాల వల్ల నిత్యవసర ధరలు పెరగడంతో పాటు సామాన్యుల జీవన విధానంపై పెనుభారం పడిందని సీపీఐ జిల్లా కార్యదర్శి కందాల రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని వీరన్నపేటలో పార్టీ జెండా ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపుతామని అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం పేదలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా పేదల ఆకాంక్షలు దృష్టిలో ఉంచుకొని పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, బాల్‌రాజ్, చంద్రమౌళి, గోపి, ఆంజనేయులు, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని శనివారం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఎస్టీయూ సభ్యులు విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని డీఆర్‌వో అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శశిధర్, నాయకులు రాజేష్‌కుమార్, అమ్మన్న, వెంకటేశ్వర్లు, విజయేందర్, కుద్రతుల్లా తదితరులు పాల్గొన్నారు.

12న క్రికెట్ టోర్నమెంట్

హన్వాడ : ఈనెల 12,13 తేదీల్లో మండలంలోని టంకర గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు కర్నెయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు ఇవ్వడం జరుగుతుందని, వివరాలకు 87 90970085 నంబర్‌ను సంప్రందించాలని ఆయన తెలిపారు.

10న ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

స్టేషన్ మహబూబ్‌నగర్ : ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఉంటుందని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీరుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రహెమాన్ సోఫీ అధ్యక్షతన జరిగే డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డితోపాటు మంత్రులు మహేందర్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎండీ.రమణారావు హాజరువుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు

పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని 14వ వార్డు కౌన్సిలర్ రతంగ్ పాండురంగారెడ్డి అన్నారు. శనివారం వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. వాటిని దుర్వినియోగం చేయకుండా సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు.



రికార్డులను పరిశీలిస్తున్న కౌన్సిలర్

ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం



కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

హన్వాడ : ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలోనే కాన్పు చేయించుకోవాలని మండల వైద్యాధికారిణి శ్రీవాణి కోరారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు చేయించుకున్న మహిళలకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో కాన్పు చేయించుకునే వారికి కేసీఆర్ కిట్‌తోపాటు, అమ్మ ఒడి పథకం ద్వారా రూ.12వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ దవాఖానల్లో కాన్పు చేయించుకుంటే వేలాది రూపాయలు ఖర్చవుతాయని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సర్కారు దవాఖాలను ఆధునీకరించడం జరిగిందన్నారు. దవాఖానకు వచ్చే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వైద్యం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హన్మంతురెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఉపాధ్యాయులైన విద్యార్థులతో గ్రామస్తులు

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలోని చౌదర్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. కలెక్టర్‌గా సౌమ్యశ్రీ, డీఈవోగా శ్రావణి, ఎంఈవోగా త్రివేణి, హెచ్‌ఎంగా స్పందనతోపాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం హెచ్‌ఎం అరుణకుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీ.లక్ష్మమ్మ హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠ్యాంశాల బోధనలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అమృతమ్మ, ఉపాధ్యాయులు వాసుదేవుడు, జయమ్మ, చెన్నయ్య, నీరజ, రామేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పాజిటివ్ హోమియోపతితో..
వ్యాధులు దూరం

- జిల్లా ప్రజలకు అందుబాటులోకి.. పూర్వకాలం నాటి వైద్యం
- సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- పాజిటివ్ హోమియోపతి క్లినిక్ ప్రారంభోత్సవం



పాజిటివ్ హోమియోపతి లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం : పాజిటివ్ హోమియోపతి చికిత్స ద్వారా అన్ని రకాల వ్యాధులు నయమవుతాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజేంద్రనగర్‌లో పాజిటివ్ హోమియోపతి క్లినిక్‌ను చైర్మన్, ఎండీ డాక్టర్ ఏఎం.రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హోమియోపతి వైద్య రంగంలో ఎంతో విశిష్టత ఉందన్నారు. పూర్వకాలం నాటి పాజిటివ్ హోమియోపతి కార్పొరేట్ వైద్యశాలను మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పూర్తిస్థాయిలో వ్యాధులను నయం చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులైన అస్తమా, సోర్మాసిస్ పూర్తిగా ఈ హోమియోపతి చికిత్స ద్వారా నయమవుతాయని, ఈ చికిత్స మందులవల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా, తక్కువ ఖర్చుతో రోగులకు వైద్యం అందిస్తారన్నారు. ఎంతో అనుభవం ఉన్న డాక్టర్ ఏఎం.రెడ్డి, డాక్టర్ సృజనల ఆధ్వర్యంలో పాజిటివ్ హోమియోపతి క్లీనిక్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, ఏఎం.రెడ్డిలు మాట్లాడారు. ముందుగా పాజిటివ్ హోమియోపతి లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంచందర్, వైస్‌చైర్మర్ రాములు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ కోరమోని వెంకటయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ శామ్యూల్, కౌన్సిలర్ కృష్ణమోహన్, మల్లు నర్సింహారెడ్డి, కె.సత్యనారాయణ, పాండురంగం, రవీందర్‌రెడ్డి, అంజయ్య, లియాసత్, తిరుపతిరెడ్డి, డీకె.సాదీక్ ఉన్నారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

- 3 ఎంపీటీసీ స్థానాలకు బరిలో నిలిచిన 9 మంది అభ్యర్థులు
- ఎన్నికల నియమావళి అధిగమిస్తే చర్యలు : సీఈవో

మహబూబ్‌నగర్ రూరల్ : జిల్లాలోని 3 ఎంపీటీసీ స్థానాలకు ఈనెల 11న ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఎన్నికలపై ఆయా మండలాల అధికారులు విస్తృతంగా ప్రచారం చేశారు. నామినేషన్ల చివరిరోజు శనివారం కావడంతో 9 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మక్తల్ మండలం లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు. నర్వ మండలం కన్మనూరు ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్, టీఆర్‌ఎస్ పార్టీతోపాటు మరో స్వతంత్ర అభ్యర్థి బరిలో ఉన్నారు. పాన్‌గల్ మండలం గోపల్‌దిన్నె ఎంపీటీసీ స్థానానికి టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ మూడు గ్రామాల పరిధిలో ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందని జడ్పీ సీఈవో కొమురయ్య తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వారికి నియమావళి అధిగమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB Claim No.206 of 2017
Between
SHRIRAM CHITS (P) Ltd.
BR. Wanaparthy ... **Disputant**
And
K. Lambadi Laxmamma and other ... **Opponents**
NOTICE
To
2) Rathod Ravi Kumar S/o R.Hanmanthu, aged 38years, Occ: Jr Accountant, O/o Dist. Treasury Office, Mahabubnagar R/o H.No.1-7-197/15, B.V.Nagar, Opp: Collector Banglow, Mahabubnagar ... **Opponent No.2**
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 20-01-2018 at 11-30A.M. for your appearance, in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
S. MALLA REDDY, Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

క్రీడలతో మానసికోల్లాసం

నెట్‌వర్క్ : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని టీఆర్‌ఎస్ రాష్ట్రకార్యదర్శి బండ్ల కృషమోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం గద్వాల మండలంలోని గోన్‌పాడ్ గ్రామంలో జిల్లా స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్తేజం నింపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన క్రీడాకారులను ఉద్దేశించి కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తనకు ఇష్టమైన క్రీడలు ఆడాలని సూచించారు. ప్రస్తుతం క్రికెట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉందని, యువకులు ఎక్కువ గా ఈ క్రీడ పై మొగ్గ చూపుతున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో పోటీలు నిర్వహించడం వల్ల స్థానిక క్రీడా కారులకు, ఆటకు గుర్తింపు వస్తుందని చెప్పారు. క్రీడాకారులు అంచలంచెలుగా తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. క్రీడాకారుల అభివృద్ధికి నావంతు సహకారం అందిస్తానని చెప్పారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుని గెలుపు కోసం ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుభాన్, సర్పంచ్ మజీద్, నేతలు సర్వారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేష్ శెట్టి, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఎన్. భీమిరెడ్డి, తండ్రి: లేట్ ఎన్. రామిరెడ్డి వయసు సుమారు : 71 సం||లు, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయీ (APCPDCL), నివాసం:జింకలపల్లి గ్రామం, రెవిన్యూ కొండెయిర్ గ్రామం, ఇటిక్యాల మండలం, ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లా, గతంలో మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ప్రస్తుత నివాసం: ప్లాట్ నం. 17A, ఇ.నం. 13-1-103/A, మోతినగర్, మేడ్చల్ జిల్లా, గతంలో రంగారెడ్డి జిల్లా, పిన్‌కోడ్-500018, ప్రస్తుతం జోగులాంబ గద్వాల్ జిల్లా గతంలో మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇటిక్యాల మండలం, రెవిన్యూ కొండెయిర్ గ్రామం, జింకలపల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 461/B1 నందు తన పూర్వీకులకు చెందిన ఆస్తి అనగా ఎకరాలు 5-39 గుంటల విస్తీర్ణంలో గల భూమికి వాస్తవ యజమాని మరియు స్వాధీనతాదారు అయి ఉన్నారు. సదరు ఆస్తి అతనికి తన తండ్రి లేట్ ఎన్. రామిరెడ్డి ద్వారా సంక్రమించినది. కానీ నా క్లయింట్‌కు తెలియకుండా నా క్లయింట్ల పెద్ద సోదరుడు అయిన లేట్ ఎన్. సంజీవరెడ్డి యొక్క భార్య **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** పేరిట సదరు ఆస్తి తప్పుగా రాయించుకోవడం జరిగింది. ఇటీవల నా క్లయింట్, జరిగిన సదరు తప్పును సరిదిద్దుటకు రెవెన్యూ అధికారులను ఆశ్రయించడం జరిగింది మరియు సదరు విషయం పెండింగ్‌లో ఉంది. కానీ **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** రెవిన్యూ రికార్డుల నందు చెయ్యబడిన తప్పు ఎంట్రీలను అవకాశంగా తీసుకుని అక్రమ కార్యకలాపాలకు అనగా నా క్లయింట్‌కు తెలియకుండా పైన వివరించబడిన నా క్లయింట్లకు చెందిన ఆస్తిని థర్డ్ పార్టీలు పేరిట రిజిస్టర్ చెయ్యబడని విక్రయ/తనఖా ఒప్పందాల్నీ ఎగ్జిక్యూట్ చేస్తోందని ఇటీవల నా క్లయింట్‌కు తెలిసింది. కావున **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** అను పై సదరు మహిళ నా క్లయింట్ ఆమోదం లేకుండా మరియు తన అక్రమ లాభాల కొరకు నా క్లయింట్‌ను మోసగించాలనే ఉద్దేశంతో పై సదరు ఆస్తిని అన్యాక్రాంతం చెయ్యాలని ప్రయత్నిస్తోందని ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజెయ్యనైనది. కావున పై సదరు ఆస్తికి సంబంధించి **శ్రీమతి ఎన్. నారాయణమ్మ**తో ఎటువంటి లావాదేవీల నందు ప్రవేశించరాదు. నా క్లయింట్, లేట్ ఎన్. రామిరెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసుడు కావున మరియు **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** థర్డ్ పార్టీల పేరిట డాక్యుమెంట్ల నిర్వహణ కొరకు సదరు ఆస్తిపై నా క్లయింట్ ఆమోదం లేకుండా ఏ విధమైన హక్కులు/టైటిల్స్/ఆసక్తిని కలిగి లేదు.

ఇ. శ్రీమంత్ రెడ్డి, యం. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు,
ఎట్: ఇ.నం. 13-2-5/1, కబీర్‌నగర్ బస్టాప్, మోతినగర్,
రంగారెడ్డి జిల్లా. సెల్: 9885413270.

విద్యార్థి దశలోనే సమాజంపై అవగాహన పెంచుకోవాలి

- పీయూ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి

భూత్పూర్ : విద్యార్థి దశలోనే సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి సూచించారు. శుక్రవారం రాత్రి మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సమాజంలోని రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ అంటేనే సేవాతత్వాన్ని అలవాటు చేస్తుందని ఆయన తెలిపారు. శిబిరంలో నేర్చుకున్న అంశాలపై నిత్యం పరిశీలించాలన్నారు. శిబిరం పూర్తయాక కూడ ఈ గ్రామంలో గుర్తించిన సమస్యలపై ఉన్నతాధికారులతో చర్చించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంవీఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, ప్రోగ్రాం అసిస్టెంట్ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీయూ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి

పత్తి విత్తనాల్లో నాణ్యత పాటించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : జేడీఏ సుచరిత

మహబూబ్‌నగర్ వ్యవసాయం : పత్తి విత్తనాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి సుచరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన ఛాంబర్‌లో పత్తి విత్తన డీలర్లు, కంపెనీ యాజమాన్యంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. విత్తనాల తయారీలో చిన్నపాటి లోపాలు జరిగినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అక్షరాస్యత తక్కువగా ఉండడం, నేలలు, వాతావరణం పత్తి సాగుకు అనుకూలం కావడంతో పత్తి విత్తన కేంద్రాలు ఈ ప్రాంతంలోనే అధికంగా ఉన్నాయన్నారు. కొన్ని కంపెనీల తీరులో మార్పు వచ్చినప్పటికీ, అక్కడక్కడ కొందరు చేస్తున్న తప్పిదాలవల్ల రైతులకు అపార నష్టం వాటిల్లుతుందని, వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తనాలను రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, విత్తనాల ప్రత్యుత్పత్తి తదితర చిన్నపాటి లోపాలవల్ల అపార నష్టం కలిగే ప్రమాదం ఉంటుందన్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సీడ్ టెస్టింగ్ ల్యాబ్‌ల్లో పరీక్ష, ట్రీట్‌మెంట్ అనంతరం ప్యాకెట్లు సీజ్ చేసి మార్కెట్‌లో విక్రయించాలని తెలిపారు. సమావేశంలో నర్మద, పాలమూరు సీడ్, నందిని, వసంత తదితర కంపెనీల యాజమాన్యం పాల్గొన్నారు.

11 నుంచి జాతీయస్థాయి సూపర్ సెవెన్ క్రికెట్ టోర్నీ

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : ఈనెల 11 నుంచి 15 వరకు జిల్లా కేంద్రంలో జాతీయస్థాయి అండర్-19 ఎస్‌జీఎఫ్ సూపర్ సెవెన్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ క్రికెట్ టోర్నీ ఆర్గనైజర్ సురేష్‌కుమార్, అండర్-19 సెక్రటరీ పాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నీలో మొత్తం 25 రాష్ట్రాల బాలబాలికల జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. 11న సాయంత్రం 4 గంటలకు టోర్నీని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మంత్రులు, ఎంపీ, జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభిస్తారని, 15న ఉదయం 11 గంటలకు టోర్నీ ముగింపు ఉంటుందని పేర్కొన్నారు.

పక్కాగా భూ రికార్డుల ప్రక్షాళన

డివిజన్‌లో 95శాతం పూర్తి : ఆర్డీవో లక్ష్మీనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీనారాయణ

భూత్పూర్ : ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనను పక్కాగా నిర్వహిస్తున్నామని మహబూబ్‌నగర్ ఆర్డీవో లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని మహబూబ్‌నగర్ డివిజన్‌లో 313 గ్రామాలకుగాను 6,54,788 సర్వేనంబర్లు ఉన్నాయని తెలిపారు. ఆయా గ్రామాలలో 5,18,009 సర్వే నంబర్ల సర్వే పూర్తికాగా, 1,14,951 సర్వేనంబర్లను సరిద్దినట్లు తెలిపారు. డివిజన్‌లో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం 95శాతం పూర్తయ్యిందని వివరించారు. 313 గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించి అధికారులు ప్రజలకు సమస్యలను వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలలో ప్రజలు ఆమోదించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. మరీ వివాదాస్పదంగా ఉంటే వాటిని బీ గ్రూప్‌లో పెడుతున్నట్లు చెప్పారు. ఇవి దాదాపు కోర్టు ద్వారానే పరిష్కరించబడుతాయని తెలిపారు. మొదటి గ్రామ సభలో పరిష్కరించబడని సమస్యలు రెండవ గ్రామ సభలో పరిష్కారం కోసం అధికారులు ప్రయత్నిస్తారని తెలిపారు. అప్పటికీ సమస్య కొలిక్కి రాకపోతే కోర్టుకు వెళ్తుందన్నారు. భూరికార్డుల ప్రక్షాళనతో వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి వెలుగులోకి వచ్చిందన్నారు. ఇందుకోసం రెవెన్యూ అధికారులు రాత్రి పగలు ఎంతో కష్టపడ్డారని వివరించారు. 2013 చట్టం అమల్లోకి వచ్చాక 123 జీవో ప్రకారంగా భారతదేశంలోనే మొదటిసారి భారీగా కర్వెన ఎత్తిపోతల పథకానికి భూములను సేకరించడం జరిగిందన్నారు. కర్వెన ఎత్తిపోతలలో నష్టపోయిన రైతులకు 38 జీవో ప్రకారంగా 189 కుటుంబాలకు భారీగా లబ్ధి చేకూరే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఆర్ఐ మధుసూదన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ
మనపత్రిక మన ఆత్మగౌరవం



తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక
నమస్తే తెలంగాణ దినపత్రిక
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా ! అయితే
ఈ దిగువ నెంబర్లకు ఫోన్ చేసి
చెపితే తక్షణమే మా సిబ్బంది
మీ చెంతకు వచ్చి మీకు మా పత్రిక అందేలా ఏర్పాటు చేస్తారు !

మా పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం కలిగితే నిస్సంకోచంగా ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించండి.

మహబూబ్‌నగర్ : 9182778028

నారాయణపేట్	: 9182778034	గద్వాల్	: 9963444641
జడ్చర్ల	: 9182778042		: 9182778036
కోస్గి	: 9704321869	కొల్లాపూర్	: 9182778047
అయిజ	: 8096606623	వనపర్తి	: 9182778041
మక్తల్	: 9182778039	అచ్చంపేట	: 8499997070
కొత్తకోట	: 7396399935	నాగర్‌కర్నూల్	: 9182778045
దేవరకద్ర	: 9912421250	కల్వకుర్తి	: 9182778040
			: 9182778043

అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 9182777072, 8096688343

(Dwaraka) https://t.me/telugudailynews

మక్తల్

ntnews.com ntmbnr.com

(Dwaraka) https://t.me/telugudailynews

శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే

ఊట్కూర్ : మండలంలోని ఒబ్లాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకుడు అనంతరాములుగౌడ్ ఇంట్లో జరిగిన శుభ కార్యానికి శనివారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి హాజరై చిన్నారి అఖిలను దీవించారు. అనంతరం ఎమ్మెల్యే విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహగౌడ్, జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ సునీతాగోపాల్‌రెడ్డి, సర్పంచ్ భీంరెడ్డి, అనుగొండ సర్పంచ్‌గోవర్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

సబ్సిడీ యంత్రాలకు దరఖాస్తు చేసుకోండి

మక్తల్ టౌన్ : 2017-18 సంవత్సరానికిగాను వరి పంట సాగు చేస్తున్న రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించే సబ్సిడీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు చివరి గడువు ఉందన్నారు. దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్ నకలు, పట్టాదారు పాస్ పుస్తకం, పాస్ ఫోటో, ట్రాక్టర్ వివరాలు, గ్రామసభ తీర్మానం పేపర్ తదితరాలను సమర్పించాలని సూచించారు. రాయితీ కింద రూ.4 లక్షలు లేదా 50 శాతం, ఎస్సీ ఎస్టీలకు రూ.7.5 లక్షలు లేదా 90 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు.అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రైతులు హమాలీలకు డబ్బులు చెల్లించవద్దు

మక్తల్ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాల్లో రైతులు హమాలీలకు కూలీ డబ్బులు చెల్లించవద్దని మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహగౌడ్ సూచించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మక్తల్ మార్కెట్ యార్డులో సోమవారం నుంచి కందులు అమ్ముకునే రైతులె వరూ హమాలీలకు డబ్బులు చెల్లించవద్దన్నారు. హాకా సంస్థ ప్రతినిధులే హమాలీలకు డబ్బులు చెల్లిస్తారన్నారు. సోమవారం నుంచి జరిగే కొనుగోళ్లలో బస్తాలు దించడం, తిరిగి లోడ్ చేయడం, ఇతరత్రా వాటికి హమాలీ ఖర్చులు చెల్లించాల్సిన అవసరం లేదని సూచించారు. ఎవరైనా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తే రైతులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని, అలాంటివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గత నెల 20 నుంచి ఇప్పటివరకు దాదాపుగా 9వేల 500 క్వింటాళ్ల కందులు కొనుగోలు చేశామన్నారు. రైతులు తమకు కేటాయించిన సమయంలోనే పంటను మార్కెట్ యార్డుకు తీసుకురావాలని సూచించారు.

అభ్యర్థులకు గుర్తుల ఖరారు

మక్తల్ టౌన్ :మండలంలోని లింగంపల్లి ఎంపీటీసీ స్థానం ఉపఎన్నికలో భాగంగా శనివారం మధ్యాహ్నం వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడంతో ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శంకరాచారి తెలిపారు. మరణించిన ఎంపీటీసీ లింగప్ప భార్య లింగమ్మకు బీరువా, రాములుకు ఎయిర్ కండిషనర్, లక్ష్మణ్‌కు గాలిబుడగ (బెలూన్) గుర్తు కేటాయించామని, రు.11న పోలింగ్, 13న ఫలితాలు వెల్లడిస్తున్నట్లు తెలిపారు.

నేటినుంచి ఉర్సు ఉత్సవాలు

మక్తల్ రూరల్ : మండలంలోని అనుగొండ, పంచదేవ్‌పహాడ్ గ్రామాల్లో నేటినుంచి ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సర్పంచులు కె.గోవర్ధన్‌రెడ్డి, సుశీలమ్మ, ఎంపిటిసిలు గడ్డంపల్లి హన్మంతు, డి.రాములు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గంధోత్సవం, సోమవారం ఫాతేహాలు, దట్టీల సమర్పణ ఉంటుందని పేర్కొన్నారు.

కన్మనూర్ ఎంపీటీసీ స్థానానికి బరిలో ముగ్గురు

నర్వ : మండలంలోని కన్మనూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీటీసీ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఎంపీడీవో రాఘవలు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ కన్మనూర్ గ్రామ పంచాయతీ ఎంపీటీసీ స్థానానికి ఐదుగురు నామినేషన్లు వేయగా ఉప సంహరణ భాగంగా బుజ్జమ్మ, బుజ్జిలు ఉపసంహరణ చేసుకోవడంతో ఉమాదేవి స్వతంత్ర, చిలకమ్మ కాంగ్రెస్, గోవిందమ్మ టీఆర్ఎస్ అభ్యర్థులుగా బరిలో ఉన్నట్లు తెలిపారు. నర్వ మండల పరిషత్ కార్యాలయంలో 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, 12న, రిపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ప్రకటన ఉంటుందని తెలిపారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం


మహిళా ఉపాధ్యాయినిలను సన్మానిస్తున్న దృశ్యం

లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్

మక్తల్ టౌన్ : సమాజంలో మహిళా ఉపాధ్యాయినిల పాత్ర కీలకమని, ఎంతోమంది బాలబాలికలు, మహిళలకు వారు ఆదర్శంగా నిలుస్తారని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్ అన్నారు. లయన్స్ క్లబ్ భవనంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళాఉపాధ్యాయినిలు అరుణ, విద్యావతి, స్వజన, లలిత, కృష్ణవేణి, సీతమ్మలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శనంగా నిలిచిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేకు ఘ నంగా నివాళులు అర్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళల చదువు కోసం పరితపించి, తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అన్నారు. అప్పట్లోనే దాదాపు 50 వరకు పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత ఆమె సొంతమన్నారు.సావిత్రీబాయి స్ఫూర్తితో ఎంతోమంది మహిళలు వృత్తి విద్యారంగంలోకి వచ్చారన్నారు. సమాజంలో ఉన్నత పౌరులను తీర్చిదిద్దే ఘనత కేవలం ఉపాధ్యాయులకే దక్కుతుందని, అలాంటి పాత్రలో మహిళలు రా ణించాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఎ. రవికిరణ్, ట్రెజరర్ పాపిరెడ్డి, సీనియర్ సభ్యులు అక్కల సత్యనారాయణ, కర్ని స్వామి, రమేష్ రావు, అనుగొండ జగదీశ్, జైపాల్‌రెడ్డి, కతలయ్య, డివిచారి, కట్టా వెంకటేశ్, నాగరాజు, అశోక్‌లు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన


వివాదస్పదంగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

నర్వ : జిల్లా రైతు సమన్వయ అధ్యక్షురాలు చిట్టెం సుచరిత మండలంలోని లంకాల గ్రా మాన్ని శనివారం సందర్శించి గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు సంబంధించిన స్థల వివాదంపై గ్రామస్తులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి విభేదాలకు తావు లే కుండా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. వాటర్ ట్యాంక్ ని ర్మాణం చేపట్టే దిశలో అక్కడ గురువారం అర్ధరా త్రి ఇటాచీకి నిప్పు అంటించిన విషయమై, ఉపాధి హామీ, మౌళిక వసతులపై చర్చించారు. ఆమె వెంబడి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, విజయ్‌కుమార్, రామన్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, జనార్ధన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్పలు

ఊట్కూర్ : నియమ నిష్టలతో అయ్యప్ప మాలను ధరించి 41 రోజుల పాటు కఠిన దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు రఘువీర్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప కొండకు శనివారం బయలుదేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఈశ్వర్‌మందిర్ ఆలయంలో శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పసుపు, కుంకుమ, తేనె, నెయ్యి, చందనంతో ఇరుముడులు ధరించి స్వామి శరణు ఘోష జపిస్తూ ప్రత్యేక వాహనాల్లో శబరిమల దర్శన కోసం తరలివెళ్లారు. శబరి యాత్రకు బయలుదేరిన వారిలో గురుస్వాములు శంకర్, రాముగౌడ్, అంజయ్య, నవీన్‌గౌడ్‌లు ఉన్నారు.


అయ్యప్పలకు ఇరుముడి కడుతున్న దృశ్యం

పొందిన రుణాలు తిరిగి చెల్లించాలి


మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్నదృశ్యం

ఊట్కూర్ : మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు ద్వారా పొందిన రుణాలను తిరిగి చెల్లించకపోతే సంఘాలను బ్లాక్ లీస్టులో పెడతామని ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ రజాక్‌పాషా సంఘం సభ్యులకు సూచించారు. శనివారం మండలంలోని చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాల్లో ఏపీజీవీబీలో రుణాలు పొందిన సంఘాల సభ్యుల ఇళ్లను బ్యాంకు అధికారులు, ఐకేపీ సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు సభ్యులకు అందాల్సిన ప్రభుత్వ స్కీంలను నిలిపివేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఐకేపీ ఏపీఎం నర్సింహులు, సీసీ హన్మంతు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, నమస్తే తెలంగాణ : నియోజకవర్గంలోని మాగనూర్ మండలం, పెకడబండ గ్రామంలో గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త పెద్ద బాల్‌రెడ్డి ఆకస్మికంగా శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి పెకడబండ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంబడి మక్తల్, మాగనూర్ టీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఎంపీటీసీ రవిశంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బీసీలు సంఘటితం కావాలి


మాట్లాడుతున్న రామాంజనేయులుగౌడ్

ఊట్కూర్ : దేశంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ వారి అభివృద్ధిని విస్మరిస్తున్నాయని బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా ప్రధానకార్యదర్శి రామాంజనేయులుగౌడ్ ఆరోపించారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు బీసీ ఐక్యవేదిక సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధిని సాధించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే ధ్యేయంగా సంఘం నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజశేఖర్ ముదిరాజ్, యజ్ఞేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, మోహన్‌యాదవ్, యల్లప్ప, బాల్‌రాజ్, కృష్ణ, బస్సప్ప, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

అరెస్టు అప్రజాస్వామికం

ఊట్కూర్ : ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె వెంకటయ్య ఆరోపించారు. శనివారం మందకృష్ణ మాదిగపై కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలనే డిమాండ్ చేస్తూ.. ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక చెక్‌పోస్టు వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల రాక పోకలకు అంతరాయం కలగడంతో ఎస్ఐ నర్సయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళన కారులను అరెస్టు చేసి పోలీస్ వాహనంలో ఠానాకు తరలించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండన్ గోపాల్, తిమ్మప్ప, అర్జున్‌రాజ్, నర్సింహులు, బాలప్ప, శ్రీను, రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ల పంపిణీ

ఊట్కూర్ : ఉపాధ్యాయుల సంఘటిత కృషితోనే విద్యావ్యవస్థ పటిష్టమవుతుందని పీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్‌గౌడ్ అన్నారు. శనివారం పీఆర్‌టీయూ నాయకులు ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను సందర్శించి 2018 కొత్త సంవత్సరం క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, హెచ్‌ఎం జగన్నాథ్‌రావు, నారాయణ, చంద్రమౌళి, విశ్వనాథ్, రజాక్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

మక్తల్ , నమస్తే తెలంగాణ/ రూరల్ : మక్తల్ పట్టణం నుంచి మండలంలోని అనుగొండ మీదుగా ఆత్మకూరు పట్టణానికి ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించాలని కోరుతూ మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహగౌడ్, అనుగొండ సర్పంచ్ కె.గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం నారాయణపేట ఆర్టీసీ డిపో ఎస్టీఐ కవితా రాథోడ్‌కు వినతిపత్రం అందించారు. గత 20ఏళ్ల క్రితమే ఈ మార్గంలో ఆర్టీసీ బస్సును నారాయణపేట డిపో నుంచి నడిపించిన చరిత్ర ఉన్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే బస్సు సర్వీసును ప్రారంభించాలని వారు కోరారు.

జడ్చర్ల

ntnews.com ntmbnr.com

(Dwaraka) https://t.me/telugudailynews

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో దంత పరీక్షలు

జడ్చర్ల రూరల్ : పట్టణంలోని రాజీవ్ నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్‌క్రాస్ జిల్లా మెంబర్ చిత్తనూరి ఈశ్వర్ మాట్లాడారు. నిత్యం మనం తీసుకునే భోజనంలో అనేక పదార్థాలు పళ్లమధ్యలో చిక్కుకుని బ్యాక్టీరియాలు చేరుతాయన్నారు. ఎస్వీఎస్ దంత వైద్య కళాశాల డాక్టర్లు విద్యార్థులను పరిశీలించి వైద్యం చేశారు. దాదాపు 150మందికి ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మెంతుల మహేశ్వర్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఎస్వీఎస్ పీఆర్వో డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు పద్మలీలా, రెడ్‌క్రాస్ మెంబర్ శ్రీరాం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలే బాలలకు దేవాలయాలు



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ భాగ్యమ్మ

రాజాపూర్: అంగన్‌వాడీ కేంద్రాలే బాలలకు దేవాలయాలని ఎంపీపీ భాగ్యమ్మ అన్నారు. శనివారం బాలానగర్ మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వరల్డ్ విజన్ వారి సహకారంతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని ఎంపీపీ భాగ్యమ్మ భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ భాగ్యమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను బలోపేతం చేయడానికి ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతి, ఎంపీడీవో ప్రవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌రావు, గండ్ల ప్రభాకర్, రాజు, నర్సింహులు, కిషోర్, కిరణ్, శివ, వెంకటయ్య పాల్గొన్నారు.

శబరిమలకు వెళ్లిన అయ్యప్ప స్వాములు



శబరిమలకు బయలు దేరుతున్న స్వాములు

జడ్చర్ల రూరల్ : మండల కాలం ఎంతో నియమ నిష్టలతో అయ్యప్ప మాలధారణ చేసి దీక్షలు చేసిన అయ్యప్ప స్వాములు శనివారం ఇరుముడులతో శబరిమలకు బయలు దేరారు. పట్టణంలోని సంతోషి మాత ఆలయంలో ఏర్పాటు చేసిన ఇరుముడుల కార్యక్రమంలో గురుస్వాములు దీక్షకాలం పూర్తి చేసిన స్వాములకు ఇరుముడులు కట్టి శరణుఘోష చెప్పించారు. వెళ్లిన వారిలో శివకుమర్ రెడ్డిగురుస్వామి, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్ గురుస్వామి, వెంగళ్‌రావు కూచుర్ నర్సింహ, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

దేవాలయం హుండీ లెక్కింపు

మిడ్జిల్: మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలో 4రోజులుగా నిర్వహించిన చెన్న కేశవ స్వామి బ్రహోత్సవాలలో హుండీ ఆదాయం రూ.10,200లు వచ్చినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం దేవాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో ఆదాయం లెక్కించారు.

విలేకరి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

జడ్చర్ల రూరల్ : పట్టణంలోని ఓ పత్రిక విలేకరి అయిన శశిదర్ రెడ్డి భార్య శారద(40) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పరామర్శించారు.పరామర్శించిన వారిలో టీఆర్‌ఎస్ నాయకుడు బాదేపల్లి రంజిత్‌బాబు, తదితరులు ఉన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్

మిడ్జిల్: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించడం దేశానికి ఆదర్శం అని ఎంపీటీసీ శివప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఏన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ప్రభుత్వానిదన్నారు.


24X7

- నిరంతర విద్యుత్‌తో అన్నదాతల్లో ఆనందం
- రాత్రి పూట చీకటి మటుమాయం
- బోర్లవద్ద పడిగాపులు ఇక బంద్
- గ్రామాల్లో కొనసాగుతున్న యాసంగి వరి నాట్లు



పోమాల శివారులో జోరుగా వరినాట్లు వేస్తున్న దృశ్యం


నవాబ్‌పేట: కరెంటు త్రీఫేజ్. వచ్చింది.. ఉరుకు.. మోటర్ పెట్టు పో... మళ్లీ కొద్దిసేపైతే కరెంటు పోతది..జల్దీ ఉరుకు అంటూ.. గత ప్రభుత్వాల హయాంలో రైతులు ఒకరికొకరు కేకలు వేసుకుంటూ సమాచారం చేరవేసుకొని తమ కరెంటు కష్టాలను చెప్పకనే చెప్తూ తమ గోసను వెల్లబోసుకునే వారు. రాత్రి పూట రైతు భోజనం చేసే సమయంలో త్రీఫేజ్ కరెంటు వస్తే..భోజనం వదిలి బోరు వద్దకు పరుగు తీయాల్సిందే. రాత్రిపూట బోరు దగ్గరే చలికి, వానకు అవస్తలు పడుతూ కునుకు తీయాల్సిందే. కానీ ఇప్పుడు... అలాంటి కష్టాలకు ఫుల్‌స్టాప్ పడింది. సాధ్యం కాదన్న పనిని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సుసాధ్యం చేసి చూపించారు. 24గంటల నిరంతర విద్యుత్‌తో రైతుల కండ్లల్లో ఆనందభాష్పాలు రాలుతున్నాయి. ఇంత కాలం మనం ఆంధ్రా పాలకుల చేతుల్లో ఇంత దోపిడీకి గురయ్యామా.. అంటూ గ్రామాల్లో రైతులు చర్చించుకోవడం విన్పిస్తోంది. గతంలో గ్రామాల్లో కరెంటు లేక దీపాల కింద వంటలు చేసిన సందర్భాలను రైతులు, మహిళలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. అప్పట్లో కరెంటు వస్తే వచ్చిందా..! అంటూ ఆశ్చర్యంగా అడిగే వారు. కానీ ఇప్పుడు కరెంటు పోతే కరెంటు పోయిందా అని అడిగే రోజులొచ్చాయి. 24గంటల విద్యుత్‌తో గ్రామాల రైతుల్లో చెప్పలేనంత ఆనందం వ్యక్తమవుతోంది. చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చిన గ్రామాల్లో బోర్లు రీచార్జ్ కాగా వర్షాలు సరిగ్గా లేక నీరు రాని ప్రాంతాల్లో మాత్రం నీటి వసతిని చూసి నాట్లు వేసుకుంటున్నారు. అన్ని కుంటలు, చెరువులు నిండితే రైతుల పంటల సాగు మరింత పెరిగేది. గ్రామాల్లో బోరుబావులు, నీటి వసతి గల చెరువుల కింద జోరుగా వరినాట్లు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించతలపెట్టిన పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలు సిరిసంపదలతో తులతూగాల్సిందే. అయితే రైతులు ఆటో స్టార్టర్లు తొలంగించాలని ప్రభుత్వం కోరుతోంది. లేకుంటే భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. రైతులు సహకరించాలని ఊరూరా..ప్రచారం నిర్వహిస్తోంది.



సాగువిస్తీర్ణం పెరిగింది

తెలంగాణ ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా చేసిన తర్వాత యాసంగి సాగును పెంచాను. గతంలో ఆరుతడి పంటలే ఎక్కువగా సాగుచేసేవాడిని. ఇప్పుడు వరిపంట సాగు చేస్తున్నాను. వర్షాలు కురిసి కాలం బాగైతే రైతే రాజుగా మారుతాడు.

-జుర్కి మహేందర్, రైతు, రుక్కంపల్లి.



24 గంటలు ఊహించలేదు

రైతులకు వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తారని ఊహించలేదు. గత ప్రభుత్వాల హయాంలో కేవలం 6గంటలు మాత్రమే కరెంటు ఇచ్చేవారు. అది కూడా లో వోల్టేజీతో వచ్చేది. ముఖ్యమంత్రికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుంది.

-అన్నవరం ఉమాపతిరెడ్డి, నవాబ్‌పేట.

తలసేమియా బాధితురాలికి చేయూత

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన



విద్యార్థికి రెఫరల్ లెటర్ ఇస్తున్న కోఆర్డినేటర్

నవాబ్‌పేట: తలసేమియా వ్యాధితో ఇబ్బందులు పడుతున్న తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని పావనికి చేయూత లభిస్తోంది. గత శుక్రవారం నమస్తేతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పలువురు అధికారులు, ఇతరులు స్పందించారు. విద్యార్థి పావని మండల కేంద్రంలోని కేంద్రంలోని కేజీబీవీలో 7వ తరగతి చదువుతోంది. కొంత కాలం నుంచి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసిందే. విద్యార్థి తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో వైద్యఖర్చులు భరించడం కష్టంగా మారిన పరిస్థితిని తెలుసుకన్న మండల ఆరోగ్యశ్రీ కన్వీనర్ యాదయ్య విద్యార్థి వద్దకు వెళ్లి ఆరా తీశారు. వైద్యఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిందిగా రెఫరల్ లెటర్ ఇచ్చారు. వివిధ ఎన్‌జీవో సంస్థలు కూడా ముందుకు వస్తున్నాయి.

క్రీడా పోటీలకు స్థల పరిశీలన

రాజాపూర్: మండలంలోని కల్లెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పలుగుమీది తండాలో ఈ నెల 12న నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు స్థల ప్రాంగణాన్ని జిల్లా క్రీడ సంఘం వారు పరిశీలించారు.

రాష్ట్ర మహాసభలకు తరలిన కార్మికులు

జడ్చర్ల రూరల్ : మున్సిపాల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలకు బాదేపల్లి నగర పంచాయతీ సిబ్బంది శనివారం హైదరాబాద్‌కు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాదేపల్లి నగర పంచాయతీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న మహాసభలకు బయలు దేరుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ వర్కర్స్ యూనియన్ సంఘం నాయకులు, 70మంది కార్మికులు సభలకు తరలివెళ్లారు.

చాకలి పోరుగర్జనకు తరలిరండి

రాజాపూర్: నేడు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం చాకలి ఐలమ్మ ప్రాంగణంలో జరుగుతున్న పోరుగర్జన సభకు మండల రజకులు భారీగా తరలి రావాలని రజక సంఘం మండల అధ్యక్షుడు దండుశంకర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమాశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యాదయ్య, వెంకటయ్య, బిక్షపతి, వెంకటయ్య, శివలింగం, రవి, రామకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం విజయవంతం

మిడ్జిల్: ఉమ్మడి మండలాల టీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలియజేస్తున్నామని ఎంపీపీ దీప, జడ్పీటీసీ హైమావతి, వైస్ ఎంపీపీ సుదర్శన్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్,జిల్లా నాయకులు సుధాబాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, కాడయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో టీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

పంటల పెట్టుబడి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవాబ్‌పేట: తెలంగాణ ప్రభుత్వం పంటల పెట్టుబడికి రైతులకు అందజేయనున్న పెట్టుబడి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అన్నవరం ఉమాపతిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని అమ్మాపూర్, దర్పల్లి గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న భూశుద్ధీకరణతో ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్‌లో భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పెట్టుబడి పథకాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు 1బీ ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఉపతహసీల్దార్ ఆజంఅలీ, సర్పంచ్ అరుణమ్మ, నాయకులు అంతయ్య, వెంకటేష్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ ప్రక్షాళన కార్యక్రమం రైతుల పాలిట వరమని తహసీల్దార్ నర్సింగ్‌రావు అన్నారు. శనివారం మండలంలోని దోండ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ గ్రామసభ సమావేశంలో పాల్గొని రైతులకు భూ సర్వే పారం1బీ కాఫీని రైతులకు అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విరాసత్ కోరకు అధికారుల చుట్టూ తిరగకుండా మీ ఇంటి దగ్గరే విరాసత్ చేశామని, ఆన్‌లైన్ సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగమ్మ, సేవ్యానాయక్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు 1బీ ఫారాన్ని అందజేస్తున్న దృశ్యం

(Dwaraka) https://t.me/telugudailynews

ఇసుక సమస్యపై.. దద్దరిల్లిన సభ

- అధికారులను నిలదీసిన సభ్యులు
- నిలిచిపోయిన అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే హామీతో శాంతించిన సభ్యులు


ఇసుక సమస్యపై సభ్యులకు వివరిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి


సమస్యలను వివరిస్తున్న సర్పంచులు

అడ్డాకుల: మండలంలో వాగులు ఉన్నా ఇండ్లు నిర్మించుకునేందుకు ఇసుక అనుమతులు ఇవ్వనందుకు అధికారులపై సభ్యులు ఆగ్రహించారు. ఎంపీడీవో నర్సింగరావు అధ్యక్షతన శనివారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ భవనాలు, మిషన్ భగీరథ ట్యాంకులు, మరుగుదొడ్లు, ఇండ్ల నిర్మాణాలు వంటి పనులకు ఇసుక అనుమతులు ఇవ్వనందుకు నిలిచిపోయాయని సర్పంచులు, ఎంపీటీసీలు తహసీల్దార్‌పై మండిపడ్డారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నేతలు మూకుమ్మడిగా అధికారులపై ఆగ్రహించారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే ఇసుక కొరతతో పనులు ముందుకు సాగటం లేదని వారు ఆరోపించారు. మండల కేంద్రంలో 20కిలోమీటర్ల వరకు పెద్ద వాగు విస్తరించి ఉన్నా వాగు శివారు గ్రామాలకు కూడా ఇసుక తేవటం కుదరటం లేదని, గ్రామ పంచాయతీ తీర్మానం చేసిన రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వటం లేదని సభ్యులు ఆరోపించారు. ఇందుకు మూసాపేట, అడ్డాకుల తహసీల్దార్‌లు రాజేందర్‌రెడ్డి, కల్యాణిలు మాట్లాడుతూ ఇసుక అనుమతులు మంజూరు మా పరిధిలో లేదని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉందని వారు సమాధానం చెప్పారు. దీనికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వ పనులకు ఇసుక అనుమతులు లేకుంటే పనులు ఎలా ముందుకు సాగుతాయని వారిని ప్రశ్నించారు. వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవటం ఎలా సాధ్యమవుతుందని అడిగారు. నియోజకవర్గంలో అడ్డాకుల మండలంలో తప్ప మిగతా మండలాలల్లో ఇసుక పంచాయితీ లేదని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు, ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల అదనపు గదులు వంటి వాటికి గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఏ పనికి ఎంత ఇసుక అవసరమ వుతుందో లెటర్ రాయించుకుని వాటిపై గ్రామ పంచాయ తీ కార్యదర్శి సంతకం చేసి ఇచ్చి నట్లయితే వారికి ఇసుక అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్‌లకు సూచించారు. గ్రామ అవసరాలకు తెచ్చే ఇసుక పక్క దారి పట్టకుండా గ్రామస్తులంతా కలిసి కట్టుగా ఉండాలని సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ఎమ్మెల్యే సూచించారు. గత రెండు సంవత్సరాల నుంచి వేసవి కాలంలో గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన డబ్బులు ఇం తవర కు ఇవ్వలేదని సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈతో ఎమ్మెల్యే లో ఫోన్‌లో మాట్లాడారు. వారం రోజులలో డబ్బులు ఇస్తామని తెలిపినట్లు సభ్యులకు వివ రించారు. గుడిబండ గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ ఆరు నెలల నుంచి ఎలాంటి పనులు చేయటం లేదని అతనిని తొలగించాలని సర్పంచ్ రంగారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామాలలోని కొంత మంది గ్రామ పంచాయతీ రోడ్లను ఆక్రమించి ఇండ్లు నిర్మించుకుంటున్నారని, అలాంటి వాటిని తొలగించాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని జడ్పీ కోఆప్షన్ సభ్యుడు పొన్నకల్ మహిమూద్ సభ దృష్టికి తెచ్చారు. మూసాపేట మండలం జానంపేట ఫీడర్ చానల్‌లో సాంకేతిక లోపం ఏర్పడితే చుట్టూ ఉన్న ఏడు గ్రామాలకు విద్యుత్ నిలిచి పోతుందని, కాలం చెల్లిన స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సంకల మద్ది ఎంపీటీసీ శెట్టిశేఖర్ విద్యుత్ అధికారులకు విన్నవించారు. త్వరలోనే స్తంభాలు ఇస్తామని, జానంపేట ఫీడర్ చానల్‌ను సరిచేస్తామని జడ్చర్ల విద్యుత్ ఏడీ తౌర్యానాయక్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.125లకే విద్యుత్ కనెక్షన్‌కు ప్రజలు ముందుకు రావటం లేదని, ప్రజలలో అవగాహన కల్పించాలని, ఇందుకు సర్పంచులు, ఎంపీటీసీలు సహకరించాలని ఆయన సభ్యులను కోరారు. రూ.125లకే విద్యుత్ కనెక్షన్ మంచి పథకమని, గ్రామంలో 100 మందికి కనెక్షన్‌లు ఇప్పిస్తే రూ.12,500లు అవుతుందని, గ్రామానికి రూ.3లక్షల విద్యుత్ సరుకు వస్తుందని, గ్రామంలోని విద్యుత్ సమస్యలు తీర్చుకోవచ్చని ఎమ్మెల్యే సర్పంచులకు వివరించారు. గుడిబండ గ్రామానికి బీటీ రోడ్డును మంజూరు చేయాలని సర్పంచ్ రంగారెడ్డి ఎమ్మెల్యేను కోరారు. మార్చి నెల తర్వాత గుడిబండకు బీటీ మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మిషన్ భగీరథకు సహకరించండి

దేశంలోనే మొట్ట మొదటగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకానికి సర్పంచులు, ఎంపీటీసీలు సహకరించాలని ఎమ్మెల్యే సభ్యులను కోరారు. కొంత మంది కాంట్రాక్టర్‌లు ఒక్కరే ఎక్కువ పనులు చేజిక్కించుకున్నందుకు పనులు పూర్తి కావటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీల కతీతంగా కాంట్రాక్టర్‌లపై ఒత్తిడి తీసుకు రావాలని పనులను పర్యవేక్షించాలని సభ్యులకు సూచించారు. మిషన్ భగీరథ పనులు మార్చి వరకు పూర్తి చేసేలా కాంట్రాక్టర్‌లతో పని చేయించుకుంటే వేసవికాలంలో ట్యాంకర్ల ద్వారా నీటి ని సరఫరా చేసే పని తప్పుతుందని సభ్యులకు వివరించారు. అనంతరం శ్రీ లక్ష్మి గ్రామైక్య సంఘం మహిళలు తయారు చేసిన పచ్చళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రతి పదహైదు రోజులకు ఒకసారి అన్నాసాగర్‌లోని తన స్వగృహానికి అన్ని రకాల పచ్చళ్లను పంపించి డబ్బులు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామన్ గౌడ్, ఎంపీపీ బగ్గి కమలమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు షఫీ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

చిన్నచింతకుంట: మండల పరిధిలోని అమ్మపూర్ గ్రామ సమీపంలో కురుమూర్తిస్వామికి సంక్రాంత్రి పండుగ మొదటి శనివారం పురస్కరించుకుని టీఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్‌రెడ్డి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెను శాలువలు, పూలమాలతో సత్కరించారు. జిల్లా నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. భక్తులు తెల్లవారుజామునుంచే పుష్కరిణీలో పవిత్రస్నానాలు చేసి స్వామిని దర్శించుకుని కొత్తమట్టి కుండలలో దాసంగాలు తయారుచేసి స్వామికి సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు.


మాజీ ఎమ్మెల్యే స్వర్ణసుధాకర్‌రెడ్డిని సత్కరిస్తున్న అర్చకులు

పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని గ్రామ సర్పంచ్ బుచ్చన్న అన్నారు. శనివారం మండలంలోని గూరకొండ గ్రామంలో స్వచ్ఛ భారత్‌పై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. గ్రామాల్లో వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛ గ్రామంగా తయారు చేయాలన్నారు. మరుగుదొడ్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించుకుంటే రూ.12 వేలు ఇస్తుందన్నారు. అదేవిధంగా భూగర్భజలాలు తగ్గకుండా ఉండేందుకు ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలను ఏర్పరుచుకోవాలన్నారు. గ్రామంలో మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి యువకులు, విద్యావంతులు, మహిళా సంఘాల వారు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు.

భక్తి శ్రద్ధలతో ఇరుముడి పూజలు


పూజలు నిర్వహిస్తున్న మధుసూదన్‌రెడ్డి

మూసాపేట: మండలంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రంలో శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఇరుముడి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు, నిజాలాపూర్, జానంపేట, తుంకినిపూర్, వేముల, దాసరిపల్లి, కొమ్మిరెడ్డిపల్లి తదితర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వామి మాలదారులందరు కలిసి శబరిమలకు బస్సులో బయలు దేరివెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన వారంత అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్ఐ అశోక్‌కుమార్ ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ

రేపు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని జీన్గిరాల గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనేవారు 7తేది లోపు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. 8వ తేదీన పోటీలు ప్రారంభమవుతాయన్నారు. వివరాలకు 9640423966, 9912925355 సంప్రదించాలని కోరారు.

కౌకుంట్లలో గ్రామ సభ వాయిదా

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని కౌకుంట్ల గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ హరగోపాల్ అధ్యక్షతన నిర్వహిస్తున్న గ్రామ సభను వాయిదా వేశారు. గ్రామ పంచాయతీ అధికారులు ప్రజలకు ఎలాంటి సమచారం ఇవ్వకుండా సభను అధికారులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారని గ్రామస్తులు కిష్టన్న, సత్యన్న, గోపాల్, ఆంజనేయులు తదితరులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి అభివృద్ధికి వచ్చిన నిధులు, అభివృద్ధి తదితర వాటి వివరాలు గ్రామ సభలో చదివి వినిపించాలని కోరడంతో ఎలాంటి సమాచారం చెప్పక పోవడంతో పూర్తి వివరాలు అందించే వరకు గ్రామసభను నిర్వహించరాదని గ్రామ సభను వాయిదా వేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఉపాధ్యాయులను కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేను కలిసిన దాసరిపల్లి గ్రామస్తులు

మూసాపేట: మండలంలోని దాసరిపల్లి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గ్రామస్తులు శనివారం కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జిల్లా విద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడారు. దాసరిపల్లి గ్రామ పాఠశాలలో మొత్తం 54 మంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు సరితను కోస్గికి డిప్యూటేషన్‌పై వెలితే విద్యార్థులకు నష్టం జరుగుతుందని, గ్రామస్తులు తన వద్దకు వచ్చారు. గతంలోనే నియోజకవర్గంలో ఉపాధ్యాయుల కొరత ఉందని, డిప్యూటీ సీఎం కడీయం శ్రీహరిని కలిసి విద్యావాలెంటరీ పోస్టులను పెట్టించామని, అయినా ఇంకా చాలా గ్రామాల్లో ఉపాధ్యాయుల సమస్య ఉంది. మా నియోజకవర్గంలో నుంచి ఏ ఉపాధ్యాయున్ని కూడా డిప్యూటేషన్‌పై పంపవద్దని, అలా పంపాల్సి వస్తే ముందస్తుగా మరో ఉపాధ్యాయున్ని ఆ పాఠశాలకు కేటాయించిన తర్వాతనే పంపాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు బోయ రాజు, తిరుపతి, విష్ణు, నాగరాజు, అనిల్, రాఘవేందర్, విజయ్, నర్సింహ్మా తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండల కేంద్రం సర్పంచ్ భాస్కర్‌గౌడ్‌తో పాటు, సంకలమద్ది గ్రామ మహిళా సంఘం సభ్యులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడంతో పాటు, మహిళా సంఘం భవన నిర్మాణానికి మరో రూ.3 లక్షల నిధులు కేటాయించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నిధుల మంజూరు పత్రాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సభ్యులు సువర్ణ, మణెమ్మ, సరోజ తదితరులు ఉన్నారు.

క్రికెట్ కిట్ వితరణ

చిన్నచింతకుంట: మండలంలోని అమ్మపూర్ గ్రామంలో శనివారం సుర్యోదయ ప్రాజెక్టులో భాగంగా నవయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకనంద యూత్ సభ్యులకు క్రికెట్ కిట్‌ను సంస్థ టీంలీడర్ నర్సింహులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె గ్రామాలలో ఆటలు ఆడటంతో క్రీడాకారుల మధ్య సత్సంబంధాలు, స్నేహభావం పెరగడంతోపాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నిర్మలగోపి , గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ పార్టీలకు చెందిన గ్రామ పెద్దలు వివేకనంద యువత పాల్గొన్నారు.

నారాయణపేట

ntnews.com ntmbnr.com

(Dwaraka) https://t.me/telugudailynews

గోదాం స్థలం కొనుగోలుకు ఆర్థిక సహాయం



చెక్కును అందిస్తున్న మాధవరెడ్డి

ధన్వాడ: ధన్వాడలో మార్కెట్ యార్డు గోదాం నిర్మాణం కోసం సేకరించిన స్థలం కొనుగోలుకు ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవరెడ్డి రూ. 2లక్షల 10 వేలను అందించారు. టీఆర్ఎస్ నాయకులు దివంగత చిట్టెం కేశవ్‌వర్ధన్‌రెడ్డి సోదరుడైన మాధవరెడ్డి ఆర్థిక సహాయం చేయడం పట్ల పలువురు అభినందించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో అఖిల పక్ష నాయకుల సమక్షంలో చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

దామరగిద్ద ఎంపీడీవోగా సందీప్‌కుమార్

దామరగిద్ద: దామరగిద్ద మండల నూతన ఎంపీడీవోగా శనివారం సందీప్‌కుమార్ బాధ్యతలను తీసుకున్నారు. ఈయన గ్రూప్ –1 పరీక్షలో ప్రతిభను కనబర్చి ఎంపీడీవోగా నియమితులయ్యారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలను తీసుకున్న సందీప్‌కుమార్‌ను ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు చెప్పారు.

ధన్వాడలో అఖిల పక్ష సమావేశం

ధన్వాడ: ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం సర్పంచ్ ఇందిరా అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ధన్వాడకు మంజూరైన మార్కెట్ యార్డు గోదాం నిర్మాణానికి సంబంధించి భూమి కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమి డబ్బులను భూమి అమ్మిన వారికి పరిహారంగా అందజేయడం కోసం ప్రత్యేకంగా అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. టీఆర్ఎస్ నాయకులు దివంగత చిట్టెం కేశవ్‌వర్ధన్‌రెడ్డి పేరు మీదుగా గోదాంను ఏర్పాటు చేయాలని అన్ని పార్టీల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, ఎంపీటీసీ మల్లయ్య, రాజుయాదవ్, ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవరెడ్డి, అబ్దుల్ రహీమాన్, కో–ఆప్షన్ సభ్యులు టీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి చాకలి చంద్రశేఖర్, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు జట్రం గోవర్ధన్‌గౌడ్, సుంకు ఉమేష్ కూమార్ గుప్తా, టీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, సంద లక్ష్మన్న, టీడీపీ నాయకులు భాస్కర్, చిన్న నర్సిములు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో ధార్మిక ప్రవచనం

ధన్వాడ: ధన్వాడ కోటపక్క ఆంజనేయస్వామి దేవాలయంలో ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ధార్మికోపాన్యాసకులు శివనాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవాన్ నామస్మరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందూర్ శ్రీనివాస్‌రెడ్డి, నీరటి నారాయణతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

నేడు దేవాలయంలో అన్నదానం

నారాయణపేట టౌన్: పట్టణంలోని యాద్గీర్‌రోడ్ సమీపంలో గల అయ్యప్పస్వామి దేవాలయంలో నేడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ గురుస్వాములు చక్రధర్ తెలిపారు. అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రకు వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు.

పరీక్షల్లో భయాన్ని వీడండి

మరికల్ : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు భయాన్ని వీడి చదివితే లక్ష్యాన్ని సాధిస్తారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం అప్పంపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువును ఇష్టంగా చదవాలని అన్నారు.



మాట్లాడుతున్న వక్తలు

సమయపాలన పాటించారా..?

ఉదయం 11.16కు ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ కుర్చీలు





ఉదయం 11:16 నిమిషాలకు ఎంపీడీవో గది

- సమయపాలన పాటించని ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు
- సమయం 11.26 అయిన కార్యాలయంలో పత్తాలేని అధికారులు

నారాయణపేట టౌన్: నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే కొందరూ ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు, ఇతరత్రా సేవలు అందక ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యాలయానికి పెద్ద బాస్‌గా ఉన్న ఎంపీడీవో జిల్లా కేంద్రంలో నివాసం ఉంటుండడంతో ప్రతి రోజు జిల్లా కేంద్రం నుంచి విధులకు వస్తున్న పరిస్థితి. అదేవిధంగా కార్యాలయంలో పనిచేసే ఎంపీడీవో తోటి ఉద్యోగులైన సూపరింటెండెంట్ రాజేందర్‌గౌడ్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్యలు శనివారం సమయం 11.26 అయిన కూడా కార్యాలయంలో విధులకు రాలేదు. కార్యాలయ బాస్‌గా ఉన్న ఎంపీడీవో వెంకటయ్య సమయం ఉదయం 11.36 నిమిషాలకు జిల్లా కేంద్రం నుంచి వస్తూ కార్యాలయంలోకి అడుగులు పెడుతుండగా కార్యాలయానికి చెందిన అటెండర్ ఒకరూ ఎంపీడీవో లంచ్ క్యారేజీని రిసీవ్ చేసుకున్నాడు.


విహారయాత్రకు బయలు దేరిన విద్యార్థులు

నారాయణపేట రూరల్: మండలంలోని బోయిన్‌పలి తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం హైదరాబాద్ విహార యాత్రకు బయలు దేరి వెళ్లారు. హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, గోల్కొండ, జూపార్క్, తదితర చారిత్రక ప్రదేశాలను విద్యార్థులు చూశారు. ఈ విజ్ఞాన విహార యాత్రలు పాఠశాలలో విద్యార్థులు పుస్తకాలలో విన్న చారిత్రక ప్రదేశాలను స్వయంగా చూసినట్లయితే వారికి ఎంతో అనుభూతి లభిస్తుందని పాఠశాల హెచ్ఎం జనార్దన్ రెడ్డి అన్నారు.



చారిత్రక ప్రదేశాలను తిలకిస్తున్న విద్యార్థులు

పేట యార్డులో నిలిచిన ధాన్యం లోడింగ్ ప్రక్రియ



ఆరుబయట కొనుగోలు చేసిన కంది బస్తాలు

నారాయణపేట టౌన్: నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో హాకా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద కంది ధాన్యం బస్తాల లోడింగ్ ప్రక్రియ శనివారం జరగలేదు. దీంతో యార్డులోని గోదాంతో పాటు యార్డు ఆవరణలో ఉన్న మూడు షెడ్లలో రైతుల నుంచి కొనుగోలు చేసిన కంది ధాన్యం బస్తాలు ఆరుబయటే ఉండిపోయాయి. ప్రతి శని, ఆదివారం రోజుల్లో హాకా సంస్థకు సెలవు ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. ఈ నెల 5వ తేదీ నాటికి హాకా సంస్థ ఆధ్వర్యంలో 7600 క్వింటాళ్ల కంది కొనుగోలు చేసిన్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన లారీ యజమానులతో ధాన్యం లోడింగ్‌కు సంబంధించి హాకా సంస్థకు కాంట్రాక్ట్ ఉండగా పేట లారీ అసోసియేషన్ వారు హాకా సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్‌ను తమకు ఇవ్వాలని పట్టుబట్టడంతో లోడింగ్ ప్రక్రియ సక్రమంగా జరగక యార్డు ఆవరణ కంది ధాన్యం బస్తాలతో నిండిపోయిందని, ఆదివారం ధాన్యం లోడింగ్ ప్రక్రియ జరిపి సోమవారం నుంచి తిరిగి రైతుల నుంచి కంది కొనుగోళ్లు చేస్తామని హాకా సంస్థ మేనేజర్ శ్రీనివాసమూర్తి తెలిపారు.

పేట యార్డులో 428 క్వింటాళ్ల కంది కొనుగోళ్లు

మార్కెట్ యార్డుకు శనివారం 428 క్వింటాళ్ల కంది విక్రయానికి రాగ ధర రూ.3500 ధర రూ.4805 పలికిందని యార్డు సూపర్‌వైజర్ భారతి తెలిపారు. అలాగే వేరుశనగ 15క్వింటాళ్లు రాగ ధర రూ.2719, ధర రూ.3705, సోన 43క్వింటాళ్లు రాగ ధర రూ. 1460, ధర రూ.2222, హంస 2 క్వింటాళ్లు రాగ ధర రూ.1790 పలికిందని ఆమె చెప్పారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నారాయణపేట రూరల్: తెలంగాణ గణిత శాస్త్ర ఫోరం మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన డివిజన్ స్థాయి గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని ఓ ప్రైవేట్ హై స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 3 బహుమతులను కైవసం చేసుకున్నారు. నితిన్, లహరి, అఖిల్ ప్రథమ బహుమతిని, భార్గవి, సాయి ఉమా శంకర్‌లు ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు శుక్రవారం డీఈవో సోమిరెడ్డి నుంచి బహుమతులు అందుకున్నారు.

యువతకు ఉచిత శిక్షణ

మరికల్ : ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ అఫ్ కన్‌స్ట్రక్షన్ వారు నిరుద్యోగులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ విభాగంలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అసిస్టెంట్ డైరెక్టర్ శివశంకర్ తెలిపారు. 8 వ తరగతి– డిగ్రీ వరకు చదువుకున్న వారు ఈ నెల 8 వతేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848274397, 944068583 లను సంప్రదించాలని తెలిపారు. మూడు నెలల పాటు ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు.

సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తులు చేసుకోండి

మద్దూరు: ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేసిన ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మిథున్‌చక్రవర్తి శనివారం కోరారు.ఎస్సీ, ఎస్టీలకు 95శాతం, ఇతరులకు 50 శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు మంజూరు అవుతాయని తెలిపారు. రెండున్నర ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధారుకార్డు, అకౌంటు పుస్తకాల జిరాక్స్‌లతో మండల వ్యవసాయ కార్యాలయంలో ఈ నెల 10 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రిన్సిపాల్‌ను సన్మానించిన నాయకులు


నారాయణపేట టౌన్: పేట సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలను స్వీకరించిన డా.కె సత్యభాస్కర్‌రెడ్డిని శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట టౌన్ సభ్యులు అదేవిధంగా ఏబీవీపీ నాయకులు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కె.సుదర్శన్‌రెడ్డి, గందెరవి, రామాంజనేయులు, ఏబీవీపీ నాయకులు ఆంజనేయులు, శ్రవణ్, వినోద్, నిరంజన్‌లు ఉన్నారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

నారాయణపేట రూరల్: పట్టణంలో అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని టీమాస్ ఫోరం రాష్ట్ర నాయకులు సాగర్, మండల కన్వీనర్‌లు కోరారు.

మీ ఓటు ‘మాకే’ వేయండి

నారాయణపేట రూరల్: పట్టణంలోని శ్రీ హంస వాహిని ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మాక్ పోలింగ్ విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ పోలింగ్‌లో పాల్గొని ఎన్నికల సరళిని తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల మాదిరిగా ఈ మాక్ పోలింగ్‌లో 8 మంది అభ్యర్థులు బరిలో నిలిచి ముమ్మర ప్రచారం చేపట్టారు. ఎన్నికలు నిర్వహించిన అనంతరం ఆంజనేయులు అనే విద్యార్థి గెలుపొందాడు. ఈ విద్యారిని పాఠశాల కరస్పాండెంట్ అనంత రెడ్డి, హెచ్ఎం గణప శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్, సభ్యులు సంతోష్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి బహుమతి అందజేశారు.



ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థులు

(Dwaraka) https://t.me/telugudailynews

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

JOB TRAINING
★ మన తెలంగాణ ప్రభుత్వ ప్రకటన మేరకు రాబోవు కాలంలో మంచి ఉద్యోగ అవకాశాలు కలిగిన గ్రేడ్-3 సి.ఎల్.ఐ.ఎస్.సి(CLISE) కోర్సు చేయుటకు చివరి తేది 09-01-2018 ఇంటర్ మీడియట్ ఆపై విద్యార్హతలు కలిగిన వారు అర్హులు వివరాలకు డైరెక్టర్ జ్ఞానసాయి ఇనిస్టిట్యూట్, జడ్చర్ల Cell:9849336556.
NT-MBR

WANTED
★Hyderabadలో గల మా కంపెనీలో Job చేయుటకు యువకులు కావలెను సాలరీ 12,000 + ఇన్సెంటివ్స్, Q : 10th/ ఇంటర్/డిగ్రీ పాస్/ ఫెయిల్, A : 18-28Yrs, అమీర్‌పేట్, Hyd, Maathrubhoomi Housing Pvt Ltd. Ph : 9849973149.
NT-7076

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133.
NT-195601

ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10622

EDUCATION TRAINING
★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

KIDNEY STONES
★మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 40 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: Rly. డిగ్రీ కాలేజ్, తార్నాక. Sec-bad. Ph: 9550336677, 9866007924.
NT-195341

AGRI BUSINESS
★Supplying Murraha Buffaloes from Haryana through All AP & TS., States. Cont: 8985414857 Venue: Kachiguda, Hyderabad.
NT-51408

DISTRIBUTORS WANTED
★Distributors Wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call : 9703601111/ 9294005679.
NT-51336

DISTANCE EDUCATION
★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087.
NT-51583

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOTS FOR SALE
★షాద్‌నగర్ 5.88 Lacs. 1 ప్లాట్ DTCP 290/HRO/H1 With బ్యాంక్‌లోన్స్ 24/7 సెక్యూరిటీ. Opp. బాబా ధాబా గేటెడ్ కమ్యూనిటీ.Ph : 9010570349
NT-197110

★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

★ హయత్‌నగర్, కుంట్లూర్, పసుమాముల రేణుక సింగాపూర్ వ్యాలీ, రేణుక రింగ్ రోడ్ సిటీ సాయి ఐశ్వర్య రేణుక గొడ్గన్ సిటీ ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించండి:9393379795.
NT-194976

SERVICES
★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

GRAND OPENING
On 7-1-2018
DTCP APPROVED LAYOUT
@ YADADRI
భూమి పూజ ఆఫర్
Per Sqyd 3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

To Book your Classified 4 lines Advt
Rs. 150/- Only (B/W)
Additional Line 40/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777651
9182777794

రక్తదానం ప్రాణదానం

- రక్తదానం పట్లఅవగాహన పెంచుకోవాలి
- జిల్లాలో 172 మంది తలసేమియా వ్యాధి పిల్లలు
- రక్తదాన శిబిరంలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : రక్తదానం ప్రాణదానం అని.. రక్తదానం చేసే విషయంలో విద్యార్థులు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని వీలును బట్టి రక్తదానం చేయాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారభించి కలెక్టర్ మాట్లాడారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు ఉన్న వారందరూ ప్రతి మూడు నెలలకు ఓ మారు రక్తదానం చేయవచ్చన్నారు. అనుకోని పరిస్థితులలో జరిగే ప్రమాదాలు, అనారోగ్యాలకు గురికావడంతో ప్రతి రోజు రక్తం అవసరమవుతుందని వివరించారు. జిల్లాలో 172 మందికి పైగా పిల్లలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని, వీరికి ప్రతి రోజు రక్తం ఎక్కించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. రక్తదానం ఆవశ్యకతను విద్యార్థి, విద్యార్థినులతో పాటు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ మానవతా హృదయంతో రక్తదానం చేయాలని సూచించారు.కళాశాలకు చెందిన విద్యార్థినులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారిని కలెక్టర్ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కలెక్టర్, రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ శ్యామ్యూల్, కోశాధికారి జగపతిరావు, సభ్యులు డాక్టర్‌ప్రతిభ, డాక్టర్ మంజుల, జనార్దన్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీబీ జైనాబ్, డాక్టర్ మెర్సీ వసంత, డాక్టర్ ఉమేరా సయీద్, మంజుల, పుష్పలత, హెల్త్ సెక్రటరీ రజిని, రెడ్‌క్రాస్ డాక్టర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్


మొక్కలు నాటి నీరు పడుతున్న కలెక్టర్

కేజీబీవీని తనిఖీ చేసిన అధికారులు

నవాబ్‌పేట : మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను రాష్ట్ర పరిశీలకుల బృందం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర పరిశీలకులు పి.కృష్ణమోహన్ నేతృత్వంలో కమిటీ సభ్యులు పాఠశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అభ్యసనాభివృద్ధి పథకంపై అధికారులు ఆరా తీశారు. విద్యార్థులు చదుర్విద ప్రక్రియలో రాణించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు చదవడం, రాయడం, గుణితం, భాగహారం తదితర అంశాలపై పట్టుబిగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల హాజరు, భోజన వివరాలను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని కాకర్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడి విద్యార్థుల విద్యాభ్యాసంపై నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు కృష్ణమోహన్, జీహెచ్‌ఎం కృష్ణయ్య, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థిని ప్రశ్నిస్తున్న అధికారులు


రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్రపరిశీలకులు

పట్టుదలతో చదివితే విజయం తథ్యం

దేవరకద్ర, నమస్తే తెలంగాణ : ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంటుందని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు కస్నానాయక్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులు, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. అనంతరం ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు వివిధ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి సమాధానలు రాబాట్టారు. విద్యార్థులు సరైన సమాధానలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో వేనుకబడిన విదాద్యార్థులను గుర్తించి ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి బాలయ్య, పాఠశాల హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు రాఘవేందర్, మాధవి, లత పాల్గొన్నారు.

పేదల పాలిట వరం కల్యాణలక్ష్మి

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, నమస్తే తెలంగాణ /అడ్డాకుల : పేదల పాలిట కల్యాణ లక్ష్మీ పథకం ఓ వరం అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీనివాసగార్డెన్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మ ంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షా దీముబారక్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గా ప్రజ లు సుఖసంతోషలతో ఉండలనేది సీఎం ఆకాంక్ష అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ అధికరంలోకి వచ్చి సీఎంగా కేసీఆర్ ఉండటం తథ్యమన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. మండలంలోని కౌకుంట్ల గ్రామానికి చెందిన మహిళా కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3 లక్షల నిధులు రావడంతో ఆ సంఘం వారికి చెక్కు అందజేశారు. మండలంలోని జీన్గిరాలకు చెందిన ఆనంతరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. మూసాపేట మండలానికి చెందిన 21 మంది కల్యాణ లక్ష్మి చెక్కులను అడ్డాకుల మండలకేంద్రంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప ంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఈవీగోపాల్, జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జెట్టి నరసింహారెడ్డి, తహసీల్దార్ చెన్నకిష్టన్న, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, శ్రీకాంత్‌యాదవ్, సర్పంచులు స్వామి, బుచ్చన్న, ఎంపీటీసీలు కృష్ణయ్య, వెంకట్రాములు, సయ్యద్‌ఫారుఖ్, నాయకులు భాస్కర్ రెడ్డి, అంజన్‌కుమార్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండరెడ్డి, కిష్టన్న , జడ్పీటీసీ రామన్‌గౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు పొన్నకల్ మహమూద్, ఎంపీపీ కమలమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, అడ్డాకుల, మూసాపేట తహసీల్దార్‌లు కళ్యాణి, రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో నర్సింగరావ్, విద్యుత్ ఏడీ తౌర్యానాయక్, కో ఆప్షన్ సభ్యులు షఫీ అహ్మద్, ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

What are the merits of road transport?

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.



- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
			1500
To Ground expenses and maintenance	500	To Legacies 50%	
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
To Surplus		By Sports income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL
Sr. COMMERCE

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

(Dwaraka) https://t.me/telugudailynews


(Dwaraka) https://t.me/telugudailynews

క్వినోవాహ్..!

- క్వినోవాతో అధిక లాభాలు
- వరిబియ్యానికి ప్రత్యామ్నాయం
- బీపీ, షుగర్ ఉన్న వారికి మేలు
- కిలో క్వినోవా ధర రూ.150 నుంచి 500
- ఎకరా సాగుతో 3 నుంచి 4 క్వింటాళ్ల దిగుబడి



క్వినోవా పంట సాగు చేస్తున్న దృశ్యం



క్వినావా విత్తనాలు

మక్తల్ టౌన్ : రాష్ట్రంలోని వ్యవసాయ శాఖ అధిక పోషక లక్షణాలున్న క్వినోవా ఉపయోగాన్ని గుర్తించి, తెలంగాణలో మరీ ముఖ్యంగా పాలమూరు జిల్లాలో క్వినోవా సాగు పెంపొందించే లక్ష్యంతో రైతులకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తోంది. క్వినోవా గురించి రైతులకు అంతగా తెలీదు కానీ పాశ్చాత్య దేశాల్లో గురించి తెలియని వారుండరు. మనం రోజూ వరి బియ్యంతో అన్నం వండుకుని తింటాం. కానీ విదేశాల్లో ఎక్కువగా వరిబియ్యం బదులు క్వినోవాను వాడుకుని భోజనం చేస్తారు. క్వినోవాలో ప్రోటీన్‌ల శాతం ఎక్కువ. విటమిన్ బీ, ఈ, కాల్షియం, మెగ్నీషియం, మాంగనీస్ పుష్కలంగా లభిస్తాయి. శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. నెమ్మదిగా జీర్ణమవుతూ, చక్కెర నిల్వలను దరిచేరనివ్వదు. దీంతో మధుమేహం దరిచేరదు. పీచు కారణంగా హృద్రోగ నివారణకు తోడ్పాటు అందించడంతో పాటు బీపీని దూరం చేస్తుంది. ఐరన్ పుష్కలంగా లభ్యం కావడంతో రక్తహీనతతో బాధపడేవారికి మంచి ఆహారంగా పనిచేస్తుంది. జొన్నలు, సజ్జలు, రాగులు వంటి వాటికి క్వినోవా ప్రత్యామ్నాయంగా పని చేస్తుండటంతో దీనికి ఎక్కడలేని డిమాండ్ ఉంది. ప్రస్తుత మార్కెట్‌లో వరిబియ్యం క్వింటాలుకు సుమారు రూ.1500 పలికితే, క్వినోవా ఒక్క కిలోకు రూ.300 నుంచి 600 వరకు మార్కెట్ పలుకుతోంది. ఒక ఎకరాలో క్వినోవా సాగు చేస్తే, సుమారు 3 నుంచి 4 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉండటంతో రైతులు అధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుతం పాలమూరు జిల్లాలో ప్రతిరైతుకు ఉచితంగా కిలో క్వినోవా విత్తనాలను ఉచితంగా అందించేందుకు వ్యవసాయ శాఖ సిద్ధమైంది.

విత్తే సమయం

సాధారణంగా క్వినోవా పంటకు చల్లటి వాతావరణం ఉండాలి. దీంతో యాసంగిలో రెండో పంట కింద అక్టోబర్‌లో రెండో పక్షం లోపు విత్తుకోవాలి. పంట పూత, విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే పంట దిగుబడి, నాణ్యత తగ్గే అవకాశం ఉంది.

అనుకూలించే నేలలు

క్వినావా పంటను ఎర్ర చల్కా నేలలు, నీరు ఇంకడంతోపాటు మురుగునీరు పోయే సౌకర్యం గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు. చౌడు నేలలు ఈ పంటలు అనుకూలం కాదు.

విత్తన మోతాదు, విత్తే పద్ధతి

ఎకరానికి కిలో నుంచి కిలోన్నర విత్తనాలు, విత్తే సమయంలో సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి. ఈ పంటను నేరుగా వెదజల్లే పద్ధతిలో విత్తుకోవచ్చు. లేదా నారుమడి తయారు చేసుకుని 21-25 రోజుల మొక్కలను నాటుకోవచ్చు. వరుసల మధ్య 45 సెం.మీ, మొక్కల మధ్య 20 సెం.మీ. దూరం పాటించాలి.

ఎరువులు, నీటి యాజమాన్యం

ఎకరానికి 50 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాషి యం నిచ్చే ఎరువులను వాడాలి. నత్రజని సగభాగం విత్తేటప్పుడు, మిగతా సగభాగం పైరు 35-40 రోజుల దశ లో వాడాలి. క్వినోవా సాగుకు 350-400 మి.మీ. నీరు అవసరం అవుతుంది. పంట కాలంలో నేలలను బట్టి 4-5 తడులు ఇవ్వాలి. గింజకట్టే దశ లో నీటిఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి. ఆకు తొలిచే పురుగు, పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనోక్రోటోఫాస్ 2 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. రసం పీల్చు పురుగులు కాడలపై, ఆకులపై ఉధృతి ఎక్కువైతే డైమిథోయేట్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పంట కోత, మార్పిడి, మార్కెటింగ్

క్వినోవా పంట 120 నుంచి 125 రోజుల్లో కోతకు వస్తుంది. కంకులను జొన్న పంట మాదిరిగా కోసుకోవచ్చు.

కంకులు బాగా ఎండిన తర్వాత విత్తనాలు సులభంగా వేరుపడతాయి. విత్తనాల పైపొర కాస్త చేదుగా ఉంటుంది. దీంతో విత్తనాలను ప్రత్యేక యంత్రాలతో శుద్ధి చేసిన తర్వాతే మార్కెటింగ్‌కు పంపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం క్వినోవా విత్తనాలను శుద్ధి చేసే యంత్రాలు ఒక్క అనంతపురం లో మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో క్వినోవా సాగు చేసే రైతులు ఖచ్చితంగా అక్కడకు తీసుకువెళ్లి శుద్ధి చేసిన తర్వాతే మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉంది. అతి త్వరలో యంత్రాలను హైదరాబాద్ చుట్టుపక్కల అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోం ది. క్వినోవా పంట సాగు చేసే సమయంలోనే మార్కెటింగ్ చేసుకుని రైతు లు విత్తు చేస్తే ఆశించిన స్థాయి కంటే మెరుగైన లాభాలు పొందడం ఖాయం.

ఆశించిన స్థాయిలో లాభాలు



క్వినోవా పంటకు ప్రస్తుత మార్కెట్‌లో అధిక ధరలు ఉండటంతో రైతులు కాస్త జాగ్రత్తగా ప్లాన్ చేసుకుని, అనువైన వాతావరణంలో సాగు చేస్తే అధిక లాభాలు ఖాయంగా వస్తాయి. క్వినోవా విత్తనాలను శుద్ధి చేయడం కాస్త ఖర్చుతో కూడుకున్న పని. మార్కెట్‌లో క్వినోవాకు ఉన్న డిమాండ్‌ను బట్టి రైతులు ఎకరానికి సుమారు 30-40 వేల వరకు లాభాలు ఆర్జించే అవకాశం ఉంది. క్వినోవా విత్తనాన్ని శుద్ధి చేసే యంత్రాలను త్వరలోనే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది

- సుబ్బారెడ్డి,
వ్యవసాయ శాఖ అధికారి, మక్తల్

సౌలభ్యం కోసమే ఏసీ బస్సు

- ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మొదటి ఏసీ బస్సు
- వనపర్తి నుంచి వయా కొత్తకోట మీదుగా హైదరాబాద్‌కు..
- త్వరలో తీర్థయాత్రలకు మరో బస్సు మంజూరు
- రవాణా శాఖ మంత్రి మహేందర్‌కు కృతజ్ఞతలు
- బస్సును ప్రారంభించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి



బస్సును నడుపుతున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి విద్యావిభాగం : జిల్లా కేంద్రం నుంచి దూర ప్రయాణం చేయడానికి సౌలభ్యం కోసమే నూతన ఏసీ బస్సును మంజూరు చేసి ప్రారంభించానని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి డిపోలో నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా మంజూరైన ఏసీ బస్సును ప్రారంభించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వన పర్తి డిపోకు ప్రజలు సౌకర్యవంతంగా రాష్ట్ర రాజధానికి, ఇతర సూదుర ప్రాంతాలకు వెళ్లేందుకు సూపర్ లగ్జరీ బస్సులు మంజురయ్యాయని అన్నారు. ఆనాడే వనపర్తి జిల్లాకు ప్రత్యేకమైన ఏసీ బస్సు కావాలని రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి లేఖ అందించడం జరిగిందన్నారు. అదే విధంగా పెబ్బేర్ మండల కేంద్రంలో ఎంఈఐ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన చెప్పారు. అదేవిధంగా మరో నూతన ఏసీ బస్సును కూడా త్వరలో మంజురు చేయించి తెలంగాణ తీర్థయాత్రలైన భద్రాద్రి, వేములవాడ, తిరుపతి, యాదగిరి తదితర ప్రాంతాలకు త్వరలో మంజూరు చేయించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ బస్సులో 40 మంది ప్రయాణించే వీలుందని, ప్రస్తుతం వనప ర్తి నుంచి హైదరాబాద్‌కు నడిపిస్తున్నామని, వ యా కొత్తకోట మీదుగా వెళ్తుందని, ఒక్కొక్కరికి రూ.250 చొప్పున చార్జీ ఆర్టీసీ అధికారులు నిర్ణయించినట్లు చెప్పారు.

మంత్రికి కృతజ్ఞతలు..

వనపర్తి డిపోకు నూతన ఏసీ బస్సు మంజురు చేసిన రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు సిం గిరెడ్డి నిరంజన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మరో బస్సును కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పూజ అనంతరం ప్రత్యేకంగా ఆయనే బస్సును నడిపి కార్యకర్తలు, కార్మికులలో ఉత్సహన్ని నింపారు.

కార్మికులు, యాజమాన్యం సన్మానం..

నూతన ఏసీ బస్సు ప్రారంభోత్సవానికి హాజరైన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఆర్టీసీ టీఎంయూ నాయకులు, ఆర్టీసీ యాజమాన్యం, డీఎం సింగం రామయ్య, రిజినల్ అధికారి మహే ష్, సీఐ దేవేందర్‌లు వేర్వేరుగా పూలమాలలతో నిరంజన్‌రెడ్డిని సన్మానించారు. డిపోకు రావడంతో పాటు అధునాతన బస్సులు మంజూరుకు కృషిచేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్.ఆర్.శంకరన్‌కు నివాళులు..

అనంతరం నిరంజన్‌రెడ్డి గ్రీన్ పార్కు కు చేరుకుని పార్కులో ఉన్న ఎస్.ఆర్.శంకరన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.శంకరన్ సేవలను ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా నంది హిల్స్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న కాలనీవాసీ శ్రీనివాసులు ఇం టికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యానికి అవసరమైతే ప్రభుత్వపరంగా అదుకునేందుకు కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

బస్టాండ్ ప్రాంగణంలో విద్యార్థులతో చర్చ..

బస్టాండ్ ఆవరణంలో ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులతో నిరంజన్ రెడ్డి ఇష్టాగోష్ఠిగా చర్చ చేశారు. విద్యార్థులు సెల్ఫీలు, వాట్సప్, పేస్‌బుక్, ట్విటర్ తదితర ఆంశాలపై చర్చించి వాటివల్ల కలిగే నష్టాలను, లాభాలను చర్చించారు. అదేవిధంగా ప్రతిరోజు వార్త పత్రికలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అందులో వ్యాస సంపుటి, వాణిజ్య, స్పోర్ట్స్ తదితర ఆంశాలపై దృష్టి కేంద్రీకరించి పేపర్ పఠనం చేసి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఆయనతో సెల్ఫీలు దిగారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణయ్య, కౌన్సిలర్లు వాకిటి శ్రీధర్, గట్టుయాదవ్, ఆవుల రమేష్, ఇందిరమ్మ, మార్కెట్ డైరెక్టర్లు నరసింహా, తిరుపతయ్య, రాములుయాదవ్, యోగానందరెడ్డి, శశిభూషన్, బీచుపల్లి, మెగారెడ్డి, ఉత్తరయ్య, రమేష్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, కిరణ్‌కుమార్, రాగివే ణు, అక్తర్, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్.ఆర్ శంకరన్‌కు నివాళులు అర్పిస్తున్న నిరంజన్‌రెడ్డి



బస్టాండ్ ప్రాంగణంలో విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

చరిత్రకు ఆనవాళ్లు.. నిలువురాళ్లు

సండే స్పెషల్ Sunday Special

- అపూర్వ కళా'ఖండం'
- 3 వేల ఏళ్ల నాటి విజ్ఞానం
- జిల్లాలో శిలాయుగం నాటి చారిత్రక సంపద
- ఖగోళ శాస్త్ర అబ్జర్వేటరీగా భావిస్తున్న నిపుణులు
- పురావస్తు శాఖ సర్వే మొదలు
- ఇప్పటికే 8 ఎకరాలను కొనుగోలు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- త్వరలో ముడుమాల్‌కు కొరియా బృందం
- ఇంగ్లాండ్ తరహాలో మార్చేందుకు ప్రతిపాదనలు
- వారసత్వంగా గుర్తించిన యునెస్కో


ముడుమాల్‌లో గుర్తించిన నిలువు రాళ్లు



మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ ప్రాంతం ఎంతో చారిత్రాత్మక కళా సంపదను కడుపులో దాచుకున్నది. వేల ఏళ్ల నాటి కళాఖండాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. ప్రత్యేకంగా కృష్ణా తీరం వెంట శిలాయుగం నాటి అపూర్వ విజ్ఞానం బయటపడింది. ఆసియా ఖండంలోనే ఎక్కడా లేని నిలువు రాళ్ల నిక్షేపం తాజాగా చరిత్రను బయటకు తీస్తుంది. రాష్ట్ర సరిహద్దులోని మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణా మండలం ముడుమాల్ గ్రామ శివారులో ప్రపంచాన్ని అబ్బురపరిచే చారిత్రాత్మక కళా సంపదను ప్రభుత్వం గుర్తించింది. ఇటీవల సెంట్రల్ వర్సిటీ అధ్యయనంలో ఈ విషయం తేలడంతో.. పురావస్తు శాఖ రంగంలోకి దిగింది. దాదాపు మూడు వేల ఏళ్ల కిందటే ఖగోళం గుట్టును గుర్తించే పరిశోధన (ఆస్ట్రానమీ అబ్జర్వేటరీ)కి కేంద్రంగా ఉన్న నిలువురాళ్ల నిక్షేపాలు తెలంగాణకు ప్రత్యేకమైన కళానిధిగా మారుతున్నది. నిలువెత్తు గండశిలలతో రుతుపవనాలతో సహా.. పలు వాతావరణ అంశాలను గుర్తించే పరిజ్ఞానానాకి ఈ నిలువురాళ్లు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఆకాశంలో నక్షత్రాలను చూసి దిక్కులను, సమయాన్ని గుర్తించేందుకు సహకరించే సప్తర్షి మండలాన్ని మూడువేల ఏళ్ల కిందటే చిత్రించిన విశేషాలు ఇటీవల పరిశోధనల్లో వెల్లడైనట్లు తేలింది. దీనికి ప్రపంచలోనే అత్యంత అరుదైన పురావస్తు ప్రాధాన్య కేంద్రంగా ముడుమాల నిలుస్తున్నది. సెంట్రల్ వర్సిటీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలతో పురావస్తు శాఖ ఉన్నతాధికారుల పరిశీలనలో పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన నివేదికలను, గుర్తించిన అంశాలను ప్రభుత్వానికి సమర్పించారు. ఆసియా ఖండంలోనే మొట్టమొదటి ఖగోళ అబ్జర్వేటరీగా భావిస్తున్న ఈ ప్రాంతాన్ని పురావస్తు శాఖ ఆధీనంలోకి తీసుకున్నది. దీనికోసం దాదాపు రూ.30 లక్షలను వెచ్చించి నిలువు రాళ్లు ఉన్న ప్రదేశాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. 8 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసిన పురావస్తు శాఖ దీనిపై లోతైన ఆధ్యాయనాన్ని మొదలుపెట్టింది.

ఆసియా ఖండంలోనే..

జిల్లాలోని కృష్ణా మండలం ముడుమాల్ ఇప్పుడు చరిత్ర పుటల్లోకెక్కింది. కర్ణాటక-తెలంగాణ సరిహద్దులోని ముడుమాల కృష్ణా తీరం వెంట బృహత్ శిలాయుగానికి చెందిన చారిత్రాత్మక సంపద ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆకట్టుకుంటోంది. 14 అడుగుల ఎత్తున్న గండశిలలను క్రమపద్ధతిలో పాతారు. దాదాపు 80 ఎకరాల్లో విస్తరించిన ఈ గండ శిలలు ఖగోళశాస్త్ర పరిశోధన కేంద్రంగా గుర్తించారు. మూడువేల ఏళ్ల కిందటే ఇంతటి అబ్బురపర్చే అంశాలను ఇక్కడ తయారు చేశారు. 14 ఎత్తులో కొన్ని నిలువు రాళ్లు, వాటి తరహాలోనే పాతిన చిన్న రాళ్లు అనేకం ఉన్నాయి. భారీ శిలలతో ఓ వృత్తాకార నిర్మాణం కూడా ఇక్కడ ఉండేది. ఆసియా ఖండంలో ఇలాంటి నిలువురాళ్ల సంపద ఎక్కడా లేదని పురావస్తు శాఖ ఆధ్యయనంలో తేలింది. వాస్తవంగా ముడుమాల శివారులోని ఈ ప్రాంతమంటే గ్రామస్తులు కొన్ని నెలల కిందట వరకు ఓ దెయ్యాలదీవిగా భావించే వారు. అసలు వీటి చరిత్ర ఏమిటనే విషయం చాలా మందికి తెలి


ఇంగ్లాండ్‌లో ప్రపంచ వారసత్వ హోదాగా గుర్తించిన స్టోన్ హెంజ్

యదు. కానీ వివిధ పరిశోధనల తర్వాత పురావస్తు శాఖ దీన్ని గుర్తించింది. ఇది తెలంగాణకు ఓ ప్రత్యేకమైన చారిత్రాత్మక సంపదగా పురావస్తు శాఖ బృందం తేల్చింది.

రాళ్ల నీడను బట్టి సమయం గుర్తింపు

ఆకాశంలోని నక్షత్ర సమూహాల్లో సప్తర్షి మండలంగా భావించే ఆకృతి కూడా ఇక్కడి నిలువు రాళ్లపై గుర్తించారు. సూర్యుడి గమనం ఆధారంగా పడుతున్న ఈ రాళ్ల నీడలను బట్టీ వాతావరణ సమయాలను శిలాయుగంలో గుర్తించేవారని ఆధ్యయనంలో పేర్కొన్నారు. నీడలు ఓ క్రమంలో.. ఓ నిర్దిష్ట ప్రాంతంలో పడటం మొదలుకాగానే రుతువులు మొదలవుతాయని అప్పుడే గుర్తించేవారు. ఈ నిలువురాళ్ల నీడలు మళ్లో క్రమంలోకి మరో చోటికి మారితే ఎండాకాలంగా, ఇలా మారుతూ వెళ్లితో వానాకాలంగా గుర్తించి, నిలువు రాళ్ల నీడల ఆధారంగా పరిస్థితులను అంచనా వేసేవారని ఆధ్యయన బృందం గుర్తించింది. దీనినే అప్పటి ఖగోళశాస్త్ర పరిశోధనశాలగా భావిస్తున్నారు. వీటితో పాటుగా చాలా రహస్యాలు ఈ నిలువురాళ్లలో దాగి ఉన్నట్లు పలు అధ్యయన బృందాలు చెబుతున్నాయి. ఇక ఇక్కడ ఉన్న రాళ్లన్నీ నల్లరాళ్లుగా తేల్చారు. చాలాకాలంగా కృష్ణానదిలో నానిన రాళ్లుగా గుర్తించారు. దీనిలో కూడా చాలా రహస్యాలున్నాయని, నిలువుగా పాతేందుకు కేవలం నల్లరాళ్లను ఎందుకు వినియోగించారనే విషయాలు బయటకు రావాల్సి ఉందని నిపుణుల బృందం పరిశోధన పుటల్లో పేర్కొంది.

80 ఎకరాల్లో గుర్తింపు

ప్రస్తుతం ఈ నిలువు రాళ్లను 80 ఎకరాల్లో ఉన్నట్లు గుర్తించారు. కానీ మొదట్నుంచీ ఎంత మేర ఉన్నదనే విషయాలు బయటకు రావాల్సి ఉన్నది. ఎందుకంటే దీన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించిన ప్రభుత్వాలు.. దశాబ్ధాల కిందటే అసైన్‌మెంట్ భూములుగా పంచారు. దీంతో కొంతమంది రైతులు వీటిని ధ్వంసం చేశారు. ప్రస్తుతం 80 ఎకరాల్లో విస్తరించినట్లు చెబుతున్నారు. కొన్ని రాళ్ల కింద గుప్త నిధులున్నాయనే కారణంతో దుండగులు వాటిని పెకిలించారు. ధ్వంసం కూడా చేశారు.

ప్రస్తుతం పురావస్తు శాఖ నివేదికలతో ప్రభుత్వం నిలువురాళ్లు ఉన్న 8 ఎకరాలను రైతుల నుంచి కొనుగోలు చేసింది. వారికి చెక్కులు కూడా పంపిణీ చేసింది. నిలువురాళ్లు ఉన్న ప్రాంతాన్ని కొనుగోలు చేసినా.. ఇంకా రక్షణ చర్యలు చేపట్టక పోవడంతో రైతులు పంటలు వేశారు. అయితే ప్రభుత్వానికి అప్పగించామని, ఖాళీగా ఉన్నాయని పంటలు వేశామని చెబుతున్నారు.

ఇంగ్లాండ్ నుంచి బృందం

ఇలాంటి నిలువు రాళ్ల నిక్షేపాలు ఇప్పటి వరకు కేవలం ఇంగ్లాండ్‌లో బయటపడ్డాయి. దీన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ హోదాను ఇచ్చింది. ఇంగ్లాండ్‌లోని విల్‌షైర్ ప్రాంతంలో ఈ తరహా నిలువు రాళ్లు ఉన్నాయి. స్టోన్ హెంజ్‌గా పేరుగాంచిన ఈ నిర్మాణాలను పరీక్షించిన ఇంగ్లాండ్ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దింది.

దాదాపు కొన్నేళ్ల కిందటే దానికి యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా దక్కడంతో పర్యాటక రంగంగా అభివృద్ధి చెందింది. దీనిలో భాగంగా పురావస్తు శాఖ నివేదికలతో ఇంగ్లాండ్‌లోని స్టోన్ హెంజ్ బృందం ఇక్కడ పరిశీలించి చిత్రీకరణ చేసుకువెళ్లారు. ఆసియా ఖండంలో కేవలం ముడుమాలలో మాత్రమే ఈ నిలువురాళ్లు ఉన్నట్లు ఇప్పటికే గుర్తించారు. దీనికి కూడా గుర్తింపు తీసుకువచ్చి, పర్యాటక కేంద్రంగా తయారు చేస్తే.. ముడుమాలకు కూడా ప్రపంచ వారసత్వ హోదా దక్కనున్నట్లు భావిస్తున్నారు.

త్వరలో కొరియా బృందం

ఉమ్మడి పాలనలో కనీసం పట్టించుకోకుండా.. ఇలాంటి సంపదను గుర్తించకుండా తెలంగాణకు పేరు తెచ్చే కళా సంపదను నిర్లక్ష్యం చేసినట్లు రుజువవుతున్నది. సెంట్రల్ వర్సిటీ ప్రొఫెసర్ కె. పుల్లారావు ఆధ్వర్యంలోని బృందం ముడుమాలపై ఆధ్యయనం చేశారు. దీనిపై ప్రభుత్వానికి నివేదించడమే కాకుండా.. విదేశాల్లో దీని విశిష్టతను బహిర్గతం చేశారు. గతేడాదిలో బెల్జియంలో జరిగిన ఓ సదస్సుతో పాటు అమెరికాలోని నార్తర్న్ ఆరిజోనా వర్సిటీలో జరిగిన ఆర్కియో అస్ట్రానమీ సదస్సులో, యురోపియన్ అసోసియేషన్ ఆఫ్ అస్ట్రానమీ ఇన్ కల్చర్ ఆధ్వర్యంలో ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో జరిగిన సదస్సుల్లో ముడుమాల్‌లో వెలుగులోకి వచ్చిన నిలువు రాళ్ల అంశాన్ని వివరించారు. దీనిలో భాగంగా పరిశోధనా పత్రాలను సైతం సమర్పించారు. దీనిలో భాగంగా పరిశోధకులు ఈ ప్రాంతాన్ని పరిశీలించేందుకు ఆసక్తి చూపినట్లు సెంట్రల్ వర్సిటీ, పురావస్తు శాఖ నివేదికల్లో ప్రభుత్వానికి వివరించారు. త్వరలో కొరియాలోని జ్యోంగి ప్రావిన్షియల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పురావస్తు అధ్యయన బృందం త్వరలో ముడుమాలకు రానున్నట్లు సమాచారం ఇచ్చారు. ఇక్కడ దాదాపు రెండ్రోజులు పర్యటించేందుకు కొరియా పురావస్తు అధ్యయన బృందం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరింది.

రైతు ఫోన్‌కు ..
వాతావరణ సమాచారం

ధన్వాడ : పంటవేసే ముందు నుంచి చేతి వచ్చే వరకు అవసరమైన వాతావరణ సమాచారం ఎప్పటికప్పుడు అన్నదాతకు చెంతకు చేర్చి అప్రమత్తం చేసేందుకు భారత వాతావరణ శాఖ ప్రయత్నిస్తుంది. దేశవ్యాప్తంగా రైతులకు ప్రాంతీయ భాషల్లోనే సమాచారం మెసెజ్ రూపంలో ఫోన్‌లకు పంపేలా ఏర్పాటు చేస్తుంది. వచ్చే వానాకాలం సీజన్ నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. వర్షధార, సాగునీటి ఆధారిత పంటలను సాగుచేసే రైతులకు వేరువేరుగా సమాచారం పంపాల్సి ఉంటుందని భావించిన వాతావారణ శాఖ ఇందుకు రాష్ట్రాల సహకారం తీసుకుంటుంది. ప్రతిరైతు ఫోన్ నెంబర్‌ను తమ డాటాల్లోకి వేసుకోనుంది. జిల్లాల వారిగా వాతావరణ అధికారులతో పాటు వ్యవసాయ శాఖ, శాస్త్రవేత, జిల్లా వ్యవసాయాధికారితో ఒక కమిటీ ఏర్పాటు కానుంది. వాతావరణంలో వస్తున్న మార్పులను పంటలను నాశనం చేస్తూ రైతన్నను అతలాకుతలంగా చేస్తున్నాయి. అందుకు ఉదాహరణ ఇటీవల వరిపంటకు వచ్చిన దోమపోటు, పత్తికి గులాబి రంగు పురుగు వాతావరణంలో కలుగుతున్న మార్పులు, ఏ సమయంలో వర్షం వస్తుంది. అకాల వర్షాలు, పంటలకు వచ్చే తెగులు, నివారణకు వాడే మందులు ప్రతీది రాష్ట్రంలోనే 44 లక్షల మంది రైతులకు తెలుగులోనే మెసెజ్ రూపంలో వారి ఫోన్‌లోకి వెళ్లేలా వాతావరణ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. ఇందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రాలను (కేవీకే) వినియోగించుకోనుంది. రైతులకు మెసెజ్ రూపంలో సమాచారాన్ని చేరవేసేందుకు ఒక కమిటీ


నారుమోస్తున్న రైతన్న

వేయనున్నారు. రైతు చెంతకు వాతావరణ సమాచారంపై హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రంలో యూజర్స్ మీట్‌ను కూడా గతంలో ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే వానాకాలం నుంచి ఏఎస్ఎం ద్వారా రైతు ఫోన్‌కు సమాచారం అందనుంది.

రైతు వద్దకే సాంకేతిక పరిజ్ఞానం...

రైతులకు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సర్కార్ కృషి చేస్తుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 2024 విజన్ డాక్యుమెంట్‌ను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. ల్యాబ్‌లకే పరిమితమైన పరిశోధనలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వచ్చే ఏడేండ్లలో రైతులకు చేరేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించేందుకు వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులు వారధులుగా నిలువనున్నారు.

డాక్యుమెంట్లోని ముఖ్యాంశాలు

- పంటల బీమాపై రైతులకు అవగాహన, నమ్మకం కల్గించడం
- భూసారానికి తగిన పంటలు ఎప్పటికి నీరు అందుబాటులో ఉండేలా నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి, నిర్మాణాలను చెపట్టుట.
- రైతులు ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు చేసుకొని వాటి ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టేవిధంగా చూడటం.
- ప్రతి రైతు భూమిని పరీక్షించి భూసార కార్డులు ఇవ్వడం.
- సేంద్రీయ వ్యవసాయంపై విస్తృతమైన ప్రచారం కల్పించడం, తద్వారా సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ వచ్చేలా చేయడం
- సాగు ఖర్చులను తగ్గించడం
- వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సాహించడం

(Dwaraka) https://t.me/telugudailynews

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానల్లో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రియ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్య్ర వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

(Dwaraka) https://t.me/telugudailynews

మహబూబ్‌నగర్

ntnews.com ntmbnr.com

(Dwaraka) https://t.me/telugudailynews

డివైడర్ ఏర్పాటు చేయండి

రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : పట్టణంలోని న్యూటౌన్‌లో నూతనంగా నిర్మించిన రోడ్డుపై డివైడర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. పట్టణంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్‌తో ఎమ్మెల్యే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. నిర్మించిన రోడ్డుపై డివైడర్ ఎర్పాటు చేయడంవల్ల ప్రజలు, వాహనదారులకు శ్రేయస్కరంగా ఉంటుందన్నారు. అన్ని వార్డుల్లో రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.పట్టణంలో రోడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రోడ్డు నిర్మాణాన్ని నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ రాంచందర్ నాయక్, ఎంఈ సత్యనారాయణ, కౌన్సిలర్ కృష్ణమోహన్, టీఆర్‌ఎస్ నాయకులు కోరమోని వెంకటయ్య, పీ.రవీందర్ రెడ్డి, మల్లు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

మహబూబ్‌నగర్ రూరల్ : జిల్లాలోని నిరుద్యోగ యువతులకు బండమీదిపల్లిలో గల దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ట్రైనింగ్ మేనేజర్ శైలకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.మూడు నెలలపాటు టైలరింగ్, బ్యూటీషన్, పీపీటీసీ కోర్సులపై 3 నెలలపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణకు 7వ తరగతి ఉత్తీర్ణులై 18–35 సంవత్సరాల వయస్సు ఉన్నవారు అర్హులని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందని, వివరాలకు 8179016533 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రేపు వలెంటీర్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో 2017–18 సంవత్సరానికి సంబంధించి నేషనల్ యూత్ వలెంటీర్లను ఎంపిక చేసేందుకు ఈనెల 8న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్రం జిల్లా యూత్ కోఆర్డినేటర్ మనక్షరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత పాలమూరు జిల్లా అభ్యర్థులు మాత్రమే తమ ఓరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని నెహ్రూ యువ కేంద్రం కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

శిక్షణ తరగతులకు.. దరఖాస్తు చేసుకోండి

మహబూబ్‌నగర్ రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలపై శిక్షణ పొందేందుకు నిరుద్యోగ వికలాంగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీడబ్ల్యూవో శంకరాచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీఎస్సీ, బ్యాంకు, గ్రూప్–1 తదితర పోటీ పరీక్షలకు 40 శాతం వైకల్యం, ఆపై కలిగిన వారు వార్షిక ఆదాయం రూ.2లక్షల్లోపు ఉండి 18–54 సంవత్సరాల వయస్సు, డిగ్రీ అర్హత ఉన్న అభ్యర్థులు శిక్షణకు అర్హులన్నారు. దరఖాస్తు ఫారాలను స్థానిక మెట్టుగడ్డలోగల జిల్లా వికలాంగుల శాఖ కార్యాలయంలో పొందవచ్చన్నారు. అర్హత గల వారికి 3 నెలలపాటు నెలకు రూ.5వేల చొప్పున స్కాలర్‌షిప్ అందజేయడం జరుగుతుందని, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోరుగర్జనను జయప్రదం చేయండి

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఆదివారం జరిగే చాకలి ఐలమ్మ పోరుగర్జనను విజయవంతం చేయాలని రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం కోరారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరు గర్జనలో రజక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మహేష్, శ్రీను, సాయి, భూషణ్, శ్రీనివాసులు, సురేష్, చంద్రమౌళి, నగేష్, శివకుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలి

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : ఆర్టికల్ 338–ఏ ప్రకారం ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని గిరిజన యువజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రమావత్ రవిరాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ వేర్వేరుగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను వేర్వేరుగా నియమించాలని కోరారు. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో లక్ష్మణ్‌నాయక్, గోవిందు, కిషన్‌నాయక్, చందునాయక్, తిరుపతినాయక్, అఖిల్‌నాయక్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవి రాథోడ్

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



వైజ్ఞానిక ప్రదర్శనల గురించి వివరిస్తున్న విద్యార్థులు



మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లాకేంద్రంలోని మోతీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నది. పాఠశాలకు చెందిన విద్యార్థులు భౌతిక, గణితశాస్త్ర, రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి పలు ప్రయోగాలు రూపొందించి ప్రదర్శించారు. ప్రత్యేకించి నేటి ఆధునిక సమాజానికి ఉపయోగపడే వ్యవసాయ రంగం, ఆరోగ్యం, తదితర ప్రయోగాలతోపాటు గణితాన్ని సులభంగా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు ప్రయోగాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, తెలుగు శ్రీశైలం, ఖాజా సలీం, నయీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

పద్మశాలి కులస్తులకు రూ.500 కోట్లు మంజూరు చేయాలి

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీ కులస్తులకు రూ.500 కోట్లు కేటాయించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోశిక యాదగిరి కోరారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార రంగం పూర్తిగా చిన్నబోయిందని, రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులు అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులందరికీ పింఛన్లు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీ నాయకులకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా దిండి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రవీందర్, మోహన్‌రావులను నియమించారు. అనంతరం రాష్ట్ర కమిటీ నాయకులను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజు, రవి, మధు, భాను ఉన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

హన్వాడ : ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని తప్పనిసరిగా నిర్మించుకొని వినియోగించాలని ఎంపీటీసీ ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మరుగుదొడ్డి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేసిందన్నారు. మరుగుదొడ్డి నిర్మించుకునే వారికి రూ.12వేల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామంలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకొని ఆదర్శంగా నిలుద్దామని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.



మరుగుదొడ్డి నిర్మాణానికి ముగ్గు వేసిన దృశ్యం

ప్రజల పక్షాన పోరాడుతాం

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్‌లు అన్నారు. శనివారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయాల్లో జరిగే సమావేశాలకు విలేకరులకు అనుమతి లేదని గత 6 నెలల కిందట జీవో వచ్చిందని, దీనిపై మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఇటీవల జరిగిన వాదోపవాదాల్లో హైకోర్టు న్యాయమూర్తి 44051/2017 ఆర్డర్‌ను ఇచ్చారని, ఇకపై పాలమూరు మున్సిపాలిటీలో జరిగే ప్రతి సమావేశంలో విలేకరులకు అనుమతించాలని మున్సిపల్ శాఖకు ఆదేశించారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పని చేస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో సీజె బెనహర్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



ఉపాధ్యాయులైన విద్యార్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లాకేంద్రంలోని టీడీగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీఈవోగా ముస్కాన్‌బేగం, హెచ్‌ఎంగా ప్రేమలత వ్యవహరించగా, ఉపాధ్యాయులుగా నందిని, అనిత, శ్రావణి, అలివేలు, నవిత, రెహనా సుల్తానా, భార్గవి, అనిత, శివ, వెంకటేష్, దావుద్ పాషా, బాల్‌రాజ్, భూషణ్, రాఘవేంద్ర, రామతులసి, సోనీబాయి, రోహిత్‌పాషా, పర్దిన్, అనిల్‌గౌడ్ వ్యవహరించారు. అత్యుత్తమ విద్యాబోధనతో ఆకట్టుకున్న నందిని, అలివేలు ప్రథమ బహుమతిని గెలుచుకోగా, అనిత ద్వితీయ బహుమతిని గెలుపొందింది. పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఎంవో హేమచంద్రుడు హాజరై బహుమతులను అందజేశారు.


జిల్లా జైలును పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : రాష్ట న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య శనివారం జిల్లా జైలు, చైల్డ్ హోంను సందర్శించారు. జిల్లా జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె జైలులో ఉన్న ఖైదీలకు 498 ఐపీసీ యాక్టు గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్‌తోపాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

PRASADS	ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX	ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX	ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR	పివిఆర్ - బంజారాహిల్స్
PVR	పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR	పివిఆర్ -పంజాగుట్ట
PVR	పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis	సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis	సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis	మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS	బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS	బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
	సినీప్లానెట్ - కొంపల్లి
	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN	జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN	సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN RADHIKA	రాధిక - కాప్రా
ASIAN	M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
LAXMIKALA CINEPRIDE	లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN SHAH SHAHENSHAH	షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX VIJAYA LAKSHMI	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown	సినీటౌన్ - మియాపూర్
TIVOLI	టివోలి - సికింద్రాబాద్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

తారకరామ - కాచిగూడ	శ్రీసాయిరాజ - ముషీరాబాద్	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	గెలాక్సీ - టోలిచౌకి
పద్మావతి - కాచిగూడ	గోకుల్ - ఎర్రగడ్డ	వైజయంతి - నాచారం	యాదగిరి - సంతోష్‌నగర్
రామకృష్ణ - అబిడ్స్	నాగేంద్ర - కర్మన్‌ఘాట్	సాయిరంగ - మియాపూర్	ప్రియా - మల్లేపల్లి
మంజు - సికింద్రాబాద్	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	అంబ - మెహదీపట్నం	శ్రీదేవి - చిలకలగూడ
అంజలి - సికింద్రాబాద్	ఇంద్ర - కర్మన్‌ఘాట్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్	శ్రీప్రేమ - తుక్కుగూడ
భ్రమరాంబ - కూకట్‌పల్లి	జ్యోతి - ఆర్.సి.పురం	విజేత - బోరబండ	కృష్ణ సినిమా - నాగారం
మల్లిఖార్జున - కూకట్‌పల్లి	శ్రీలత - ఆర్.సి.పురం	సత్యం - అమీర్‌పేట్	స్వప్న 70 - కాటేదాన్
శివపార్వతి - కూకట్‌పల్లి	శ్రీదేవి - ఆర్.సి.పురం	BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 35 - కాటేదాన్
అర్జున్ - కూకట్‌పల్లి	శ్రీకృష్ణ - ఉప్పల్	సూపర్ - బాలాపూర్	సంతోష్ - ఇబ్రహీంపట్నం
విశ్వనాథ్ - కూకట్‌పల్లి	శ్రీనివాస - ఉప్పల్	ఆరాధన - తార్నాక	జగదాంబ - ఘట్‌కేసర్
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	రాజ్యలక్ష్మి - ఉప్పల్	విమల్ - బాలానగర్	జ్యోతి - ఐడిఎ బొల్లారం
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్	లక్ష్మీకళామందిర్ - అల్వాల్	కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి	కృష్ణ సినిమా - అలియాబాద్
మెగా - దిల్‌సుఖ్‌నగర్	నర్తకి - అల్వాల్	యాకుత్ మహల్ - యాకుత్‌పుర	సెలక్ట్ - మచ్చబొల్లారం
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	విజయలక్ష్మి - మహేశ్వరం	వెంకటసాయి - కీసర
శ్రీరాములు 70 - మూసాపేట్	సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్	SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు	లక్ష్మి - శంషాబాద్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి	శ్రీరమణ 35 - అంబర్‌పేట్	రుక్మిణి - పటాన్‌చెరు	గణేష్ - శంషాబాద్
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి	శ్రీరమణ 70 - అంబర్‌పేట్	వెంకట్రామ - కాచిగూడ	వెంకటేశ్వర - మేడ్చల్
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి	సుష్మ - వనస్థలిపురం	శ్రీరామ - బహదూర్‌పుర	
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి	సంపూర్ణ - వనస్థలిపురం		
శారద - కాప్రా	విష్ణు - వనస్థలిపురం		
SVR'S శివశక్తి - కాప్రా			
భుజంగ - జీడిమెట్ల			
రంగ - జీడిమెట్ల			

మరియు మీ అభిమాన థియేటర్లలో

(Dwaraka) https://t.me/telugudailynews

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 5.45, 9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00

ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM

ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM

పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM

పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM

పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM

బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM

బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM

టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM

జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM

సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM

శివగంగ -దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM

మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM

సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM

M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00

షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM

శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM

ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10

ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్

దేవి - జనగాం

రామకృష్ణ - షాద్‌నగర్

నట్‌రాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00

సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30

స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM

SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00

విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00

అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

సంక్రాంతి శుభాకాంక్షలతో... ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
సినీపోలిస్-కూకట్‌పల్లి
సినీపోలిస్-మల్కాజ్‌గిరి
మంత్రామాల్ -అత్తాపూర్
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ -పంజాగుట్ట
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక- కాప్రా
టివోళి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
M CUBE - అత్తాపూర్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్


సినీటౌన్ - మియాపూర్

శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE శశికళ సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్	ASIAN RADHIKA MOVIEPLEX రాధిక- కాప్రా	ASIAN CINEMAS ATTAPUR M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA శివగంగ-దిల్‌సుఖ్‌నగర్	INOX BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్	MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి	INOX M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్	Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్	PVR CINEMAS పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్	Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి	T² Multiplex తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి	PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట	Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి	ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్	ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
			GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్	అంబ - మెహదీపట్నం	సెన్సేషన్ ఇన్ఫోస్మియా - ఖైరతాబాద్
రంగ - జీడిమెట్ల	శ్రీదేవి - ఆర్.సి.పురం	ఆరాధన - తార్నాక	SVC మహాలక్ష్మి - కొత్తపేట్
విమల్ - బాలానగర్	రాజ్యలక్ష్మి - ఉప్పల్	నాగేంద్ర - కర్మన్‌ఘాట్	కుమార్ 70- కాచిగూడ
విష్ణు - వనస్థలిపురం	సంతోష్ 70- అబిడ్స్	మెట్రో - బహదూర్‌పుర	రుక్మిణి - పటాన్‌చెరు
	శివరంజని - ఇస్నాపూర్	శ్రీ సాయిపూజ - సూరారం	లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS GLOBAL CINEMAS LLP

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి : ఎమ్మెల్యే ఆల


యువకులకు క్రికెట్ కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే


భూత్పూర్: యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం అన్నాసాగర్ గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో యువకులకు క్రికెట్ సామాగ్రిని మూసాపేట మండలంలోని దాసరిపల్లి, దేవరకద్ర మండలంలోని గోపన్‌పల్లి గ్రామాలకు చెందిన యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు చదవుతో పాటు, ఆటలపై కూడ ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. యువకులు అవకాశం దొరికితే అన్ని రంగాలలో పట్టు సాధించాలని కోరారు. ఇష్టమైన ఆటల్లో రాణించాలని, ఆటల ద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట మండల టీఆర్‌ఎస్ యువత విభాగం అధ్యక్షుడు బోయరాజు, గోపన్‌పల్లి యువజన సంఘం సభ్యులు కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

SUPER HIT... విజయవంతమైన 3వ వారం


శాంతి 70 MM A/C నారాయణగూడ 11.15, 2.15, 6.00, 9.00 PM
అర్జున్ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
లక్ష్మీకళ- మూసాపేట్ 11.15, 2.45, 6.15, 9.45
జిపిఆర్-కూకట్‌పల్లి 11.00, 1.50, 4.50, 7.40 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.50, 4.50, 7.45 PM
M CUBE - అత్తాపూర్ 1.50, 7.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00, 9.00
రాధిక- కాప్రా 1.50, 7.40
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.30, 1.10, 8.10, 10.45 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.40, 4.40,7.40, 10.15
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 2.15, 6.15, 9.15
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 2.20, 8.00
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 1.40, 7.30
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.30, 7.40
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.30
పివిఆర్ - బంజారాహిల్స్ 1.50
పివిఆర్ -పంజాగుట్ట 1.40,10.30
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 12.00, 8.10
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.20, 8.10, 10.50 PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.30, 4.20
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.30, 4.20
మంత్రామాల్ -అత్తాపూర్ 4.00, 10.40
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 4.30, 10.15
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.30
సినీటౌన్ - మియాపూర్ 6.00, 6.00PM
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15, 9.15
టివోలి - సికింద్రాబాద్ 1.50, 4.45, 10.20
శ్రీదేవి మాల్ - హన్మకొండ 2.10, 7.40
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.50, 7.40
రాజధాని కాంప్లెక్స్ -దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
జ్యోతి - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్-మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
స్వప్న కాంప్లెక్స్ -కాటేదాన్ 2.15 PM, 6.00PM
SVC మహాలక్ష్మి- కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం


లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30
ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM
విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00
శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
జ్యోతి - ఐడిపిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
మరియు మీ అభిమాన థియేటర్లలో.... ASIAN ENTERPRISES

నేడే బ్రహ్మాండమైన విడుదల


తెలుగు వర్షన్‌లో
శ్రీమయూరి 70ఎంఎం- ఎ/సి కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15PM
ఇంగ్లీష్ వర్షన్‌లో
తారకరామ 70ఎంఎం- ఎ/సి కాచిగూడ 11.15, 2.15, 6.00, 9.00PM
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.45,3.45,5.55
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.35,2.15,8.10,11.00
మంత్రామాల్ -అత్తాపూర్ 12.15,5.10,10.50
CCPL-మల్కాజ్‌గిరి 12.15,4.35,10.25PM
మంజీరామాల్-కూకట్‌పల్లి 12.15, 4.45, 10.50PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 12.10,2.30,10.40PM
టీవోళి - సికింద్రాబాద్ 11.45AM, 5.15PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 5.00, 10.00
లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ 11.30 & 6.15 PM
Large screen ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 12.30 & 11.15 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 10.40, 2.50, 7.25,10.30
సినీ స్క్వేర్ - ఉప్పల్ 11.00,1.45, 7.40PM
విజయలక్ష్మి -ఎల్.బి.నగర్ 11.00 & 7.45 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 1.30, 10.50PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.50,5.00,10.10PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.50, 5.50, 8.20, 11.00
పివిఆర్ -పంజాగుట్ట 11.00, 5.30, 8.00
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 2.30 & 10.10 PM
టీవోళి - సికింద్రాబాద్ 10.15 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 1.30 & 7.30PM
రాధిక- కాప్రా 4.25 & 10.15 PM
M CUBE - అత్తాపూర్ 11.00, 1.50, 4.35, 10.30
సినీప్లానెట్ - కొంపల్లి 10.50, 4.35, 7.50 PM
సినీటౌన్ - మియాపూర్ 11.00, 2.15, 6.00 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
హిందీ వర్షన్‌లో
వెంకటరమణ మెగాప్లెక్స్ కాచిగూడ 11.30, 2.30, 6.00, 9.15
మిరాజ్ సినిమాస్- గుల్బర్గా, శెట్టి మల్టిప్లెక్స్-గుల్బర్గా, ముక్తా ఎ2 సినిమాస్- గుల్బర్గా
MOVIE DYNAMIX RELEASE CONTACT : 9885862211/9849717862

నేడే చూడండి


దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 6.00, 9.15PM
Enjoy 4k Digital projection & Dolby atmos sound System
మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM
పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్
SRI VENKATESHWARA FILMS RELEASE

నేడే చూడండి


తెలుగు వర్షన్‌లో
సంధ్య 70ఎంఎం- ఎ/సి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00PM
సాయిపూజ 70 ఎంఎం - సూరారం 11.00, 2.00, 6.00, 9.00
సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 4.40
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.50 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 4.25
సాయికృష్ణ - కరీంనగర్
లలిత - నిజామాబాద్
నర్తకి - ఖమ్మం
వెంకటేశ్వర - నల్గొండ
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శాంతి - పాల్వంచ
పూర్ణ - కొత్తగూడెం
తిరుమల - సూర్యాపేట
గోపాలకృష్ణ - భద్రాచలం
భవాని - కొత్తకోట
రంగ - వనపర్తి
నటరాజ్ - సిరిసిల్ల
కృష్ణప్రియ - కోదాడ
హిందీ వర్షన్‌లో
సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.15
మెట్రో 70 ఎంఎం - బహదుర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
యాకుత్‌మహల్ డీలక్స్ - యాకుత్‌పుర 12.00, 3.00, 6.30, 9.30
పివిఆర్ -పంజాగుట్ట 4.15
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.40
ఐనాక్స్ MP MALL – కాచిగూడ 4.55
M CUBE - అత్తాపూర్ 10.45,10.15
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.15
మంత్రామాల్ -అత్తాపూర్ 2.25
సినీటౌన్ - మియాపూర్ 2.15
టీవోళి - సికింద్రాబాద్ 11.00
E4 ENTERTAINMENT THROUGH KFC ENTERTAINMENTS

(Dwaraka) https://t.me/telugudailynews

చదువు సక్రమంగా చెబుదాం


మాట్లాడుతున్న డీఈవో సోమిరెడ్డి

డీఈవో సోమిరెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లాలోని ఆయా పాఠశాలల్లో విద్యా బోధన సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఈవో సోమిరెడ్డి, రాష్ట్ర పరిశీలకులు కోరారు. జిల్లాలోని ఆయా పాఠశాలల్లో అమలవుతున్న త్రీ-ఆర్స్ ప్రక్రియను రాష్ట్ర పరిశీలకులు గత రెండు రోజులుగా జిల్లాల్లోని ఆయా పాఠశాలల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంఈవోలతో ప్రత్యేక రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు నరేష్, మధుసూదన్‌రెడ్డి, ఫసియొద్దీన్, కృష్ణమోహన్, రతంగ పాండురెడ్డి, హస్సానాయక్, వేణుగోపాల్ తదితరులు మాట్లాడారు. జిల్లాలోని పలు పాఠశాలలను పరిశీలించామని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు చదవడం, రాయడం, గణితం పట్ల ఆసక్తిని పెంచు కోవడం జరిగిందన్నారు. మరికొన్ని పాఠశాలల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ఎంఈవోలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఉన్నత పాఠశాలల్లోనూ పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నాయనిరాష్ట్ర పరిశీలకులు పేర్కొన్నారు. డీఈవో సోమిరెడ్డి మాట్లాడుతూ త్రీ ఆర్స్ ప్రక్రియను సమర్థవంతంగా అమలుచేసే విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక తరగతులను నిర్వహించడం కాదు, విద్యార్థులు వాస్తవంగా చదువుతున్నారా? లేదా అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. విద్యార్థులు చదువుకోమని చెప్పి ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లలో, పత్రికలు చదవడంలో నిమగ్నం కాకుండా పూర్తిస్థాయి దృష్టిని విద్యార్థులుల చదువు పైనే సారించాలన్నారు. విద్యార్థుల చదువు తీరును ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రతి 15 రోజులకు ఒకమారు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రివ్యూ నిర్వహించేందుకు ఎంఈవో చర్యలు చేపట్టాలని డీఈవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో హేమచంద్రుడు తదితరులు ఉన్నారు.


హాజరైన ఎంఈవోలు

అనాథాశ్రమంలో దుప్పట్లు పంపిణీ


విద్యార్థులకు దుప్పటు పంపిణీ చేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ శరణాలయంలో విద్యార్థులకు ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్‌రెడ్డి సేవా సమితి సభ్యులు శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. అనాథశ్రమంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి రూరల్ సీఐ పార్థసారథి, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ 66 మంది పిల్లలకు ఈ దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు రెండు, మూడు రోజులలో అంధుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేస్తామని దేశాయ్ ప్రకాష్‌రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కలాం పాషా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు గోపీ, సర్దార్‌బేగ్, సయ్యద్‌పాషా, సూపరింటెండెంట్ వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

షీటీంకు చిక్కిన ఆకతాయిలు

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లాకేంద్రంలో ఇద్దరు యువకులు అమ్మాయిలను వేధిస్తుండగా షీ టీం పోలీసులు అదుపులోకి తీసుకొని మహిళా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇందుకు సంబంధించి సీఐ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం శనివారం బస్టాండు సమీపంలో రేవా బేకరీ వద్ద రవి, రామకృష్ణ అనే ఇద్దరు యువకులు రోడ్డుపై వెళ్తున్న అమ్మాయిలను వేధిస్తున్నట్లు షీటీం నిఘా బృందం గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సీఐ సీతయ్య ఈ ఇద్దరు ఆకతాయిలతోపాటు వారి తల్లిదండ్రులను పిలిపించి సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇంకోసారి ఇదే తప్పు మళ్లీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆకతాయిలకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ సీతయ్య

అన్నా..నీ రుణం మరువలేమన్నా..

భూత్పూర్: మండలంలోని హస్నాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల ఆ గ్రామ సర్పంచ్ కొండయ్య ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డిని శనివారం రాత్రి అన్నాసాగర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండయ్య మాట్లాడుతూ మా గ్రామానికి బీటీ రోడ్డు కావాలని గతంలో ఎమ్మెల్యేలు పి.చంద్రశేఖర్, పులివీరన్న, సీతాదయాకర్‌రెడ్డిలకు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశాం. ఎవ్వరూ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషి ఫలితంగా రూ.2కోట్ల, 40లక్షలు మంజూరయ్యాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 60 ఏండ్ల మా కల నిజమైందని ఆయన ఈ విషయంలో ఎమ్మెల్యే కృషిని మర్చిపోలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు అంజనేయరెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న హస్నాపూర్ సర్పంచ్ కొండయ్య

గాండ్ల సంఘం భవన నిర్మాణానికి రూ.5లక్షల ప్రొసిడింగ్‌ను అందజేసిన ఎమ్మెల్యే

మండలంలోని అమిస్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న గాండ్ల సంక్షేమ భవన నిర్మాణానికి శనివారం రాత్రి అన్నాసాగర్ గ్రామంలో రూ.5లక్షల ప్రొసిడింగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు భూషణ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.5లక్షలను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం నాయకులు రవికుమార్, మల్లేశ్వర్, రాజయ్య, శివకుమార్, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉండాలి

మహబూబ్‌నగర్ వ్యవసాయం: పల్లెలు సస్యశ్యామలం కావడంలో కీలక పాత్ర వ్యవసాయ అధికారులదని, రైతుకు అండగా ఉంటూ విధులు సక్రమంగా చేసే వ్యవసాయ అధికారికి మంచి గుర్తింపు ఉంటుందని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. శనివారం తన చాంబర్‌లో తెలంగాణ అగ్రి డాక్టర్స్ డైరీని ఆవిష్కరించారు. కొత్త డైరీలో అధికారులతో పాటు, సాగుకు సంబంధించిన మంచి సమాచారం పొందుపర్చారని అధికారులను ఆయన అభినందించారు. అంతకు ముందు నూతన డైరీని ఆయన ఆవిష్కరించారు. జేడీఏ సుచరిత ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు డీఆర్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, మార్క్‌ఫెడ్ డీఎం జాన్ సుధాకర్, గ్లోరీ, చంద్రమౌళి, శారద, పురుషోత్తం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ వ్యవసాయం: పశు సంవర్ధక శాఖ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. శనివారం పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయం ఆవరణలో జేడీఏ దుర్గయ్య ,నాగర్‌కర్నూల్ ఏడీ అంజిలప్ప, వనపర్తి ఏడీ వీరనంద ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మలివిడత తెలంగాణ ఉద్యమం ప్రతి ఒక్కరిలో అనేక మార్పులు తీసుకువచ్చిందని ఆయన గుర్తుచేశారు. అప్పటి నుంచి ఉన్నతస్థాయి, చిరు ఉద్యోగులు కలిసి మెలిసి మర్యాద పూర్వకంగా ఉంటున్నారన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగులలో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తఖీబాబా, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శంకరయ్య, సజ్జాద్, శివప్రసాద్, మహేష్ , వెంకటేశ్వర్లు , ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్: బేడ బుడగ జంగం కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ వనం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈడీని తిట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ క్రైం: ప్రభుత్వ ఆదికారిని అకారణంగా ఓ వ్యక్తి తిట్టిన ఘటనపై జిల్లాలో ఉన్న అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు ఖండించారు. కలెక్టర్ రొనాల్డ్ రోస్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి ప్రభుత్వ ఉద్యోగులు అయిన మాకు పూర్తి రక్షణ కల్పించాలని జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయ్‌కుమార్‌ను ఓ వ్యక్తి ఫోన్ చేసి అకారణంగా తిట్టడం సరికాదన్నారు. వెంటనే అతన్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డీఆర్‌వో, టీజీవో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ రావు, బక్క శ్రీనివాసులు, జగదీష్, గౌస్, తదితర ఉద్యోగ సంఘం నాయకులు ఉన్నారు.

అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లొద్దని కలెక్టర్‌కు విజ్ఞప్తి

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్: ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లవద్దని జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు శనివారం కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఎంతో మంది కమిషన్, చైర్మన్లు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని వారు గుర్తు చేశారు. ఈ వర్గీకరణ ఆర్టికల్ 344(1) వ్యతిరేకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డబ్బ రాములు, దాసరి కృష్ణయ్య, హన్మంతు, సుభాష్, వెంకటయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ చెన్నయ్య మృతి

హన్వాడ: మండలంలోని షేక్‌పల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ చెన్నయ్య శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 2009నుంచి 2013వరకు ఎంపీటీసీగా పని చేశారన్నారు. 2014లో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటు. దీంతో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొండ లక్ష్మయ్య, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు శ్రీకాంత్‌గౌడ్, అమర్‌తో పాటు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

దళితవాడలో సమస్యలను పరిష్కరించాలి

హన్వాడ: దళితవాడల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చంద్రకాంత్ అన్నారు. శనివారం మండలంలోని చిన్న దర్పల్లి గ్రామంలోని దళితవాడలో టీ మాస్ అధ్వర్యంలో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీలు లేక ఇండ్ల మధ్యలోనే ప్రవహిస్తున్నాయి. దళితులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు బాల్‌రాజ్, భీమయ్య, సుగుణ, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

షేక్‌పల్లిలో వ్యక్తి..
దారుణ హత్య


గంగిరెడ్డి మృతదేహం

- అక్రమ సంబంధమే కారణం ?
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ

హన్వాడ : ఓ వ్యక్తిని కత్తితో దాడి చేసి దారుణంగా హత్య చేసిన సంఘటన మండలంలోని షేక్‌పల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా మార్కపురం గ్రామానికి చెందిన సాధిక్‌పాషా తన భార్య జహీరాతో కలిసి మండలంలోని షేక్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం పనుల్లో కొన్ని నెలల నుంచి పని చేస్తూ జీవనం గడిపేవారు. గత నెల 31న సాధిక్ పాషా భార్య జహీర అక్క దగ్గరకు వెళ్లాడు. రెండు రోజుల తరువాత ఆయన షేక్‌పల్లి గ్రామానికి తిరిగి వస్తుడంగా ప్రకాశం జిల్లా రామయపల్లే గ్రామానికి చెందిన గంగిరెడ్డి ఆయన్ని వెంబడించాడు. మార్కపురం రైల్వే స్టేషన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఆయన్ని పట్టుకున్నారు. అనంతరం గంగిరెడ్డి పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. శుక్రవారం రాత్రి షేక్‌పల్లి గ్రామానికి గంగిరెడ్డి వచ్చి సాధిక్‌పాషా, జహీర నిద్రపోతుడంగా మూడు సార్లు తలుపులు కొట్టి పారిపోయాడు. దీంతో సాధిక్‌పాషకు అనుమానం వచ్చి భార్యను ఇంట్లో పెట్టి పక్కన పొదల్లో నిఘా పెట్టాడు. గంగిరెడ్డి ఇంట్లోకు వెళ్లేది చూసి కత్తితో పొడిచి, గొంతు కోశాడు. దీంతో గంగిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సాధిక్‌పాషా భార్య జహీరాకు మూడేళ్ల నుంచి అక్రమ సంబంధం ఉండేదని పలువురు తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఏఎస్ఐ వెంకటస్వామితో పాటు సిబ్బంది చేరుకుని సంఘనటనపై గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ

సంఘటన స్థలాన్ని సీఐ పార్థసారధిగౌడ్ పరిశీలించారు. ఎప్పుడు హత్య జరిగింది.. వారు ఎప్పుడు ఇక్కడికి వచ్చారు అనే పలు అంశాలపై ఆరా తీశారు. అలాగే జహీరాను ప్రశ్నించారు. సాధిక్‌పాషను హత్యపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా దవాఖానకు తరలించారు.

హక్కుల సాధనకు కలసిరావాలి

ఊట్కూర్ : రాజ్యాంగ పరంగా, ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు కుల మతాలకతీతంగా కలిసి రావాలని జేవీవీపీఎస్ జిల్లా కన్వీనర్ హాజమ్మ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అనేక హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాల్సి ఉందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మూడెకరాల వ్యవసాయ భూమిని, రెండు పడకల గదిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జనవరి 2 నుంచి 22 వరకు జరిగే సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు నారాయణ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండల కేంద్రంలోని ప్రభుత్వం బాలుర పాఠశాలలో 1986-87 సంవత్సర పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల నాయకుడు కొండ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులకు సన్మానకార్యక్రమం నిర్వహిస్తామని పూర్వ విద్యార్థులు అధికంగా హజరు కావాలని కోరారు.

బెల్టు షాప్‌పై దాడి

మహబూబ్‌నగర్ క్రైం: ఎదిర రెవెన్యూ వార్డులో దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేసి 88 మద్యం సీసాలను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఖాజాఖాన్ తెలిపారు. శనివారం రాత్రి ఎస్ఐ తన సిబ్బందితో కలిసి తనిఖీలకు వెళ్లగా ఇద్దరు తమ దుకాణాలలో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని దాడి చేశారు. ఈ దాడిలో మద్యాన్ని సీజ్‌చేసి, చంద్రకాంత్ రెడ్డి, చిన్నయ్యలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యాన్ని ఎక్సైజ్ అధికారులకు అందజేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు విస్తరణలో కోల్పోయిన..
ఇళ్లను పరిశీలించిన డీఈపీవో

నర్వ: మండల కేంద్రంలో ఇటీవల చేపట్టిన రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులు గత కొద్ది రోజుల క్రితం మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో శనివారం నారాయణపేట డీఈపీవో రమేష్ నర్వకు చేరుకుని రోడ్డు ఇళ్లను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద వీటికి సంబంధించి గ్రామస్తులు, గ్రామ పెద్దలు, బాధితులతో కలిసి విచారణ చేపట్టారు. ఈ నెల 8 వరకు వీటిపై పూర్తి విచారణ జరిపి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. స్థానికులు, గ్రామస్తులు తమకు ఎలాంటి వాదనలు, ఫిర్యాదులు అందించాలని ఆయన సూచించారు. ఈయన వెంట ఈవోపీఆర్‌డీ పాండు, ఆర్‌అండ్‌బీ ఏఈ, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు


ప్రమాదానికి గురైన కారు

రాజాపూర్ : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బాలానగర్ మండలకేంద్రం సమీపంలోని పెద్దయపల్లి గేటు వద్ద శనివారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ లాయక్‌అలీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట పట్టణానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు జరీనాబేగం, రజీయాబేగం, లయక్‌అహ్మద్ వ్యక్తిగత పనులపై కారు (ఏపీ23 క్యూ6099) లో నారాయణపేట నుంచి హైదరాబాద్ వెళ్తుండగా 44వ జాతీయ రహదారిపై పెద్దయపల్లి మలుపు వద్ద హైదరాబాద్ నుం చి ఉడిత్యాల వైపు వెళ్తున్న లారీ (ఏపీ13వై361)ని వెనుక నుం చి ఢీ కొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం108లో హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

అందరిని ఆదుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి


సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

భూత్పూర్: సమాజంలోని అందరి అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన అన్నాసాగర్ గ్రామంలో తన నివాసంలో మండలంలోని మద్దిగట్ల గ్రామానికి ముదిరాజ్ కమ్యూనిటీ భవననిర్మాణం కోసం రూ.2లక్షల ప్రొసిండింగ్‌ను అందజేశారు. అదేవిధంగా నియోజక వర్గంలోని చిన్నచింతకుంట మండలంలోని పల్లమర్రి గ్రామానికి చెందిన బాలయ్య ఏడు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి రూ.60వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును, మృతుని భార్య బాలమ్మకు అందజేశారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పయనంలో నడుస్తున్నాయని, ప్రజలంతా ఎవరిపనిని వారు చేసుకుంటుపోతే ఎలాంటి గొడవలుండవని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు సమానత్వం ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల కో ఆర్డినేటర్ నర్సింహాగౌడ్, ఎంపీటీసీ రమేష్‌చందర్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంరెడ్డి, వెంకట్రాములు, రామేశ్వర్‌రావు, ముదిరాజ్ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, లక్ష్మయ్య, ఆంజనేయులు, కుర్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో గందరగోళం

మక్తల్ రూరల్: మండలంలోని కర్ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన గ్రామసభలో గందరగోళం చోటు చేసుకుంది. గత నాలుగున్నరేళ్ల కాలంలో గ్రామ పంచాయతీ నిధుల విషయంలో సర్పంచ్ అవినీతికి పాల్పడ్డాడంటూ ఒక వర్గం, లేదంటూ మరో వర్గం పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో గ్రామసభకు హాజరైన అధికారులు కిమ్మనకుండా ప్రేక్షకపాత్ర వహిస్తూ ఉండిపోయారు. మొత్తం రూ.37లక్షల్లో చాలావరకు దుర్వినియోగమయ్యాయంటూ గ్రామస్తులు బాబురెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, గాసం రంగప్ప, గుగ్గిళ్ల వెంకటప్పలు సర్పంచ్ రాఘువేంద్రగౌడ్‌ను నిలదీశారు. గ్రామాభివృద్ధి కోసం మంజూరైన లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారంటూ విమర్శించారు. దీంతో సర్పంచ్ వర్గం వారు ప్రతి విమర్శలు చేయడంతో గ్రామసభలో గందరగోళం జరిగింది. సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆర్థికంగా బాగుంటుంది. రావలసిన బకాయిలు వసూలవుతాయి. వివాదాల్లో కానీ, కోర్టు కేసుల్లో కానీ విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అభివృద్ధి సాధిస్తారు. అలాగే స్నేహితుల నుంచి అనుకోని సాయం అందుతుంది. లోన్ కోసం లేదా ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ రోజు అనుకూల ఫలితం ఉంటుంది. ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయి.

వృషభం : మీరు ఇష్టపడిన వారికి మీ ప్రేమను వ్యక్తం చేయటానికి, స్నేహితులతో ఉన్న వివాదాలను తొలగించుకోవటానికి అనుకూల దినం. అలాగే మిత్రుల నుంచి సహాయం ఆశిస్తున్నవారికి వారు అనుకున్న సాయం అందుతుంది. మీ పిల్లలకు సంబంధించి ఉన్నత విద్యావకాశాలు మెరుగవుతాయి.

మిథునం : ఈ రోజు పని మీద ఎక్కువగా ధ్యాస ఉండదు. ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి, కుటుంబ సభ్యులతో గడపాలి అనే ఆలోచన అధికంగా ఉంటుంది. విద్యా సంబంధ వ్యవహారాలకు, భూ, గృహ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. భూమి లేదా వాహనం కొనుగోలు చేయదలచిన వారు ఈ రోజు తీసుకోవచ్చు.

కర్కాటకం : ఈ రోజు వ్యాపార వ్యవహారాలకు, ముఖ్యమైన ఒప్పందాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణం చేసే అవకాసం ఉంది. అలాగే విదేశం నుంచి ఒక ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. కొత్త పరిచయాలు, స్నేహాలు ఏర్పడతాయి. మీ భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవడం మంచిది. ఉద్యోగంలో మార్పుకానీ, ట్రాన్స్ఫర్ కానీ ఉంటుంది.

సింహం : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాకపోయే సరికి కొంత నిరాశకు లోనవుతారు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. లేనిచో అవమానాల పాలవుతారు. ఇంటికి సంబంధించి ఏదైనా వస్తువు కొనడం కానీ, బాగు చేయించడం కానీ చేస్తారు.

కన్య : ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. మానసికంగా ఉత్సాహంగా గడుపుతారు. మంచి ఆహారం తీసుకోవడం కానీ, నూతన వస్త్రాలు కొనుగోలు చేయడం కానీ చేస్తారు. కొన్ని విషయాల్లో అత్యుత్సాహానికి పోకుండా ఉండటం మంచిది. మీ జీవిత భాగస్వామి నుంచి అనుకోని సహాయం లభిస్తుంది.

తుల : కొంత బద్ధకంగా ఉంటుంది. చిన్న పనికి అయినా ఇతరులపై ఆధారపడటం కానీ, ఇతరుల సాయం తీసుకోవటం కానీ చేస్తారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగంలో అనుకోని సమస్య కారణంగా ఆందోళనకు గురవుతారు. అలాగే మిత్రులతో అభిప్రాయ భేదాలు ఏర్పడే అవకాశముంటుంది.

వృశ్చికం : ఈ రోజు ఆర్థిక లావాదేవీలకు, పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. గతంలో పెట్టిన పెట్టుబడులకు మంచి లాభాలు గడిస్తారు. మీ సంతానం కారణంగా ఆనందం పొందుతారు. స్నేహితులతో ఎక్కువ సమయం గడుపుతారు అలాగే కొత్త స్నేహాలు, పరిచయాలు ఏర్పడతాయి.

ధనుస్సు : ఈ రోజు మీరు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న పనులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో అనుకూల మార్పు ఉంటుంది. మీ పనికి గుర్తింపు లభిస్తుంది. మీ పై అధికారులనుంచి అనుకోని బహుమతి అందుకుంటారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. మీ సంతానం కారణంగా మీరు ఆనందం పొందుతారు.

మకరం : ఈ రోజు మీరు రోజువారీ కార్యక్రమాల నుంచి విశ్రాంతిని కోరుకుంటారు. ఒకే రకమైన జీవన విధానంలో కొంత మార్పు సాధించాలన్న ఆలోచన కలిగి ఉంటారు. అనుకోని ప్రయాణం కానీ, కొత్త వ్యక్తులను కలుసుకోవడం కానీ జరుగుతుంది. మానసికంగా ఏదో తెలియని అలజడిని, వెలితిని కలిగి ఉంటారు.

కుంభం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతితో ఉంటారు. అనుకోని అవమానం కానీ, భయం కానీ ఎదురవుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవటానికి అనువైన రోజు కాదు. కుటుంబ సభ్యుల అనారోగ్యం కూడా మీ ఆందోళనకు కారణం అవొచ్చు. ఖర్చుల విషయంలో జాగ్రత్త అవసరం.

మీనం : ఈ రోజు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. మీ కుటుంబ సభ్యులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. వివాదాల్లో, పోటీల్లో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆరోగ్యం బాగుపడుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

విద్యార్థులు క్రీడల్లో .. రాణించాలి

- శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్
- అట్టహాసంగా ప్రారంభమైన కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ చాంపియన్‌షిప్ టోర్నీ
- కేజీబీవీ అకాడమీ బాలికలకు వరం
- డీఈవో సోమిరెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్



ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన ధన్వాడ కేజీబీవీ అకాడమీకి ట్రోఫీ అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్‌రాధాఅమర్



రెండో స్థానంలో నిలిచిన మాగనూర్ కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీకి ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్: మహబూబ్‌నగర్ కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు క్రీడల్లో ముందుండాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మైదానంలో కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ చాంపియన్‌షిప్ టోర్నీని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన జిల్లాలో ప్రయోగాత్మకంగా బాలికలకు కేజీబీవీ అకాడమీ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులను హైదరాబాద్ స్పోర్ట్స్‌కు ఎంపిచేస్తామన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. దేశంలో ఎక్కడ పోటీలు జరిగిన అకాడమీ క్రీడాకారులను పంపించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, క్రీడ కోటలో ఉద్యోగ అవకాశాలు లభిస్తామని తెలిపారు. అనంతరం డీఈవో సోమిరెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, కేజీబీవీ అకాడమీల ఏర్పాటు బాలికలకు వరం అన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో టీవీఎల్ సత్యవాణి, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ పీడీ చెన్నవీరయ్య, కోచ్‌లు సునీల్, ఖలీల్, పీఈటీలు ఆనంద్, నిరంజన్‌రావు, మేరిపుష్ప, రామన్న, గోపాలం, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్ ధన్వాడ కేజీబీవీ అకాడమీ

జిల్లా పరిషత్ మైదానంలో జరిగిన కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ చాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. 100, 200, 800 మీటర్ల పరుగు పందెంతో పాటు ఫ్లెక్సిబిలిటీ, వర్టికల్ జంప్, స్టాండింగ్, షటిల్‌రన్, మెడిసిన్‌బాల్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్ అంశాల్లో పోటీలు నిర్వహించగా అన్ని విభాగాల్లో ధన్వాడ కేజీబీవీ అకాడమీ బాలికలు ప్రతిభ కనబరిచి 28 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్ సాధించింది.

27 పాయింట్లతో మాగనూర్ కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ రెండోస్థానంలో, 14 పాయింట్లతో హన్వాడ కేజీబీవీ మూడో స్థానంలో నిలిచింది. విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్, డీవైఎస్‌వో సత్యవాణి ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా రాధాఅమర్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడస్ఫూర్తిని చాటాలన్నారు. అకాడమీల నుంచి ఆణిముత్యాలు వెలికితీయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి.. సెపక్‌తక్రా పోటీలు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ : సెపక్‌తక్రా సీనియర్స్ రాష్ట్ర స్థాయి పోటీలు మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. నస్పూర్‌కాలనీ సింగరేణి మనోరంజని సముదాయ్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి 10 జిల్లాల నుంచి దాదాపు 150మంది క్రీడాకారులు తరలివచ్చారు. ముందుగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, ఎమ్మెల్యే దివాకర్‌రావులు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు తెలంగాణ ప్రభుత్వ పెద్దపీట వేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు క్రీడలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ నుంచి వివిధ క్రీడాపోటీల్లో ప్రతిభా కనబర్చుతున్న క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహ బహుమతులు అందజేస్తున్నట్లు వెల్లడించారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగాల భర్తీలో మంచి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలో క్రీడాపోటీలు నిర్వహిస్తే సింగరేణి ఎంతో సహకరిస్తుందన్నారు. సెపక్‌తక్రా తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిష్ణవేణి హైస్కూల్ విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బేర సత్యనారాయణ, ఎస్‌వోటూజీఎం సత్యనారాయణ, డీవైపీఎం తుకారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వంగ తిరుపతి, నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఈశ్వరాచారి, అశోక్, పానుగంటి సత్తయ్య, బండి రమేష్, అన్నయ్య, హైమద్, గోపాల్‌రెడ్డి, మోతె రాఘవరెడ్డి, లెక్కల విజయ్, సెపక్‌తక్రా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.



ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేయాలి

- జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ రూరల్ : గత సంవత్సరం హరితహారంలో నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ రొనాల్డ్ రోస్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన హరితహారంలో నాటిన మొక్కలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ల వారిగా నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆయా శాఖల వారిగా నాటిన మొక్కలు ఎన్ని బతికి ఉన్నాయో నివేదిక సమర్పించాలన్నారు. వాటిని వచ్చే సోమవారం నాటికల్లా అందించాలన్నారు. టీఎస్‌ఆర్‌టీసీ, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ తదితర శాఖల నివేదికలను అందించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి శాఖకు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. అందుకు ఇప్పటినుంచే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో గంగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయ్‌కుమార్, పశుసంవర్ధక శాఖ ఏడీ దుర్గయ్య, హౌజింగ్ పీడీ రమణారావు, డీపీవో వెంకటేశ్వర్లు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి మమతా ప్రసాద్, ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దిలీప్‌కుమార్, డీఈవో సోమిరెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ రాంచందర్‌నాయక్, డీడీ హర్టికల్చర్ సరోజినిదేవి, వ్యవసాయ అధికారి సుచరిత, డీఎస్‌వో శారద ప్రియదర్శిని, మత్స్యశాఖ ఏడీ ఖదీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్

నాటు భలే ఘాటు గురూ..



అమ్మకానికి ఉంచిన నాటు కోళ్లు

సంక్రాంతి వచ్చిందంటే పల్లెల్లో నిండుదనం కనిపిస్తుంది. మొదటి రోజు భోగి పండగ పిండివంటలతో గడుపుతారు. రెండోరోజు మహిళలు ముగ్గులతో కనువిందు చేస్తారు. కాని మూడోరోజు కనుమ వచ్చిందంటే ఇంట్లో సందడే సందడి. ఇటు కొత్త అల్లుళ్ల కోసం కొనుగోలు చేసిన నాటు కోళ్ల రుచి ఇంత అంత కాదు. రోజురోజుకు నాటు కోడి ఘాటుగా మారుతున్నాయి. నాటు కోళ్ల రుచికోసం జనం ఇప్పటి నుంచే తహతహలాడుతున్నారు. నాటు కోడి విక్రయాలు శనివారం నుంచే మరికల్ మండల కేంద్రంలో జోరందుకుంది. ప్రస్తుతం నాటి కోడి ధర ఒక్కటి రూ. 500లు పలుకుతున్నాయి.

- మరికల్

